తరంగాలు

రిపోర్టర్లు కావలెను

అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న ' తరంగాలు ' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.

సంప్రదించండి...

94949 23460



ఎడిటర్ : రచ్చం వారరాజు

RNI . TELTEL / 2022 / 83463

జాతీయ దిన పత్రిక

# తరంగాలు

Tharangalu Daily News Paper

ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

హైదరాబాద్

గురువారం

10 ఏప్రిల్ 2025

సంపుటి : 285

సంచిక : 2

పేజీలు : 12

వెల రూ.5.00

Epaper : WWW.tharangalu.comEpa

Published From: Hyderabad,Circulated: Hyderabad,Nalgonda,Khammam,Rangareddy,sangareddy,Warangal,Kurnool,Kadapa,Amaravathi,Krishna




## దేశానికి ఆదర్శంగా

# తెలంగాణ కులగణన




### కులగణన తేలితేనే ఆయావర్గాలకు న్యాయం

- వారి వాటా వారికి దక్కడంలో అవకాశం
- అలాంటి ప్రయత్నాలను అడ్డుకుంటున్న బీజేపీ
- రాజ్యాంగ స్ఫూర్తిని కాలరాస్తున్న బీజేపీ, ఆర్ఎస్ఎస్
- అహ్మదాబాద్ కాంగ్రెస్ సదస్సులో రాహుల్

**అహ్మదాబాద్, ఏప్రిల్ 09 తరంగాలు**

కులగణన ద్వారా తెలంగాణ దేశానికి ఆదర్శంగా నిలిచిందని, దేశమంతా కలుగణన జరగాలన్నదే కాంగ్రెస్ లక్ష్యమని కాంగ్రెస్ అధినేత రాహుల్ గాంధీ అన్నారు. ఆయా వర్గాలకు వారి హక్కులు

-మిగతా 2 లో



## భారతదేశంలో జైన మతం విడదీయలేని బంధం

- ఉగ్రవాదం లాంటి సవాళ్లకు జైనమత విలువలే సమాధానం
- మహావీర్ జయంత్యుత్సవంలో ప్రధాని మోడీ

**న్యూఢిల్లీ ఏప్రిల్ 09 తరంగాలు**

భారత దేశానికి గుర్తింపు తీసుకురావడంలో.. జైన మతం వెలకట్టలేని పాత్రను పోషించిందని ప్రధాని నరేంద్ర మోదీ పేర్కొన్నారు. ప్రపంచానికి సవాళ్లుగా మారిన ఉగ్రవాదం, యుద్ధం, పర్యావరణ పరిరక్షణ లాంటి సమస్యలకు.. జైన మత విలువలు సమాధానం ఇవ్వగలవన్నారు. నవకర మహామంత్ర దివస్ సందర్భంగా ఢిల్లీలో జరిగిన

-మిగతా 2 లో



## మోడీ దేశానికి తీవ్ర నష్టం

- ఆయనను తప్పిస్తేనే దేశానికి మోక్షం
- రాహుల్ ఆదేశాలతో కులగణన చేపట్టాం
- తెలంగాణ విముక్తికి పటేల్ కారణం
- తెలంగాణ ఇచ్చిన సోనియా ధన్యురాలు
- అహ్మదాబాద్ కాంగ్రెస్ సభలో రేవంత్ వ్యాఖ్యలు

**అహ్మదాబాద్, ఏప్రిల్ 09 తరంగాలు**

ప్రధాని మోదీ మతాల మధ్య చిచ్చు పెట్టి దేశాన్ని విభజించాలని చూస్తున్నారని సీఎం రేవంత్ రెడ్డి ఘాటు విమర్శలు చేశారు. మోడీని తప్పిస్తే తప్ప దేశానికి విముక్తి లేదని అన్నారు. గాంధీ సిద్ధాంతాలకు వ్యతిరేకంగా పనిచేస్తూ గాడ్సే సిద్ధాంతాన్ని ప్రోత్సహిస్తున్నారని రేవంత్ విమర్శించారు. దేశ యువత ఏకం కావాల్సిన

-మిగతా 2 లో



## సైబర్ ఫ్రాడ్ నేరాలపై ప్రత్యేక దృష్టి

- -సవాళ్లకు అనుగుణంగా పోలీస్ శాఖ సన్నద్ధం
- -పరిశ్రమల్లో మహిళా ఉద్యోగుల రక్షణ కోసం షీ టీమ్
- -డీజీపీ జితేందర్ వెల్లడి

**హైదరాబాద్ ఏప్రిల్ 09 తరంగాలు**


వాణిజ్య రంగంలో మారుతున్న సవాళ్లకు తగిన విధంగా స్పందించేందుకు తెలంగాణ పోలీస్ శాఖ ముందడుగు వేస్తోందని డీజీపీ జితేందర్ తెలిపారు. ముఖ్యంగా సైబర్ ఫ్రాడ్ నేరాలను అరికట్టేందుకు ఐజీ ర్యాంక్ అధికారిని ప్రత్యేకంగా నియమించామన్నారు.

-మిగతా 2 లో

## పెట్రోల్ ధరలతో

# కేంద్రం ఆర్థిక దోపిడీ


- సెస్సు వసూళ్లతో సొంత రాజకీయ ప్రచారాలు
- సమాఖ్య వ్యవస్థను నిర్వీర్యం చేస్తున్న మోడీ
- పెంచిన ధరలను వెంటనే ఉపసంహరించుకోవాలి
- కేంద్రమంత్రి హర్దీప్ సింగ్ పూరికి కేటీఆర్ లేఖ



**హైదరాబాద్ ఏప్రిల్ 09 తరంగాలు**

పెట్రోల్ రేట్లను సెస్సుల రూపంలో పెంచుతూ మోదీ ప్రభుత్వం తీవ్రమైన ఆర్థిక దోపిడికి పాల్పడుతూ రాష్ట్రాల హక్కులను కబళిస్తోందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. వసూలైన సెస్సులతో మౌలిక సదుపాయాలను కల్పించకుండా తమ సొంత రాజకీయ అజెండా ప్రచారాల కోసం వినియోగిస్తున్నారని మండిపడ్డారు. పన్నుల్లో రావాల్సిన న్యాయమైన వాటాను రాష్ట్రాలకు ఇవ్వకుండా దేశ సమాఖ్య వ్యవస్థను నిర్వీర్యం చేసే కుట్రలకు మోడీ ప్రభుత్వం పాల్పడు తుందని విమర్శించారు.

-మిగతా 2 లో




## కీలక వడ్డీరేట్లను సవరించిన ఆర్‌బీఐ

- వరుసగా రెండోసారి రెపోరేటు 0.25 శాతం మేర తగ్గింపు
- తగ్గనున్న గృహ, వాహన రుణాల వడ్డీల భారం
- ద్రవ్యపరపతి కమిటీ నిర్ణయాలు ప్రకటించిన గవర్నర్ మల్హోత్రా
- బంగారం రుణాలపై ఆంక్షలు విధించే యోచనలో ఆర్‌బీఐ

**ముంబై ఏప్రిల్ 09 తరంగాలు**

విశ్లేషకుల అంచనాలను నిజం చేస్తూ కీలక వడ్డీ రేట్లను ఆర్‌బీఐ మళ్లీ సవరించింది. వరుసగా రెండోసారి రెపో రేటును 0.25 శాతం మేర తగ్గించింది. ఈ మేరకు ద్రవ్య పరపతి విధాన కమిటీ నిర్ణయాలను ఆర్‌బీఐ

-మిగతా 2 లో



## ఏదో ఒకరోజు మోడీ దేశాన్ని అమ్మేస్తారు

- ప్రభుత్వ సంస్థలన్నీ ప్రైవేట్ వరం అవుతున్నాయి
- ఎన్నికల సంస్థలు కూడా మోడీ గుప్పిట చిక్కుకున్నాయి
- బ్యాలెట్ పోరే దేశానికి శ్రీరామరక్ష
- అహ్మదాబాద్ కాంగ్రెస్ సభలో మల్లికార్జున ఖర్గే

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 09 తరంగాలు**

ప్రధాని మోడీ ఏదో ఒకరోజు దేశాన్ని అమ్మేస్తారని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే తీవ్ర విమర్శలు చేశారు. మోడీ స్వరాష్ట్రమైన గుజరాత్ అహ్మదాబాద్‌లో అఖిల భారత కాంగ్రెస్ కమిటీ- (ఎఐసిసి) సమావేశాలు జరుగుతున్నాయి. అహ్మదాబాద్‌లో జరుగుతున్న ఈ సమావేశాల్లో ఆయన మాట్లాడుతూ..

-మిగతా 2 లో

## కేసీఆర్‌ది సాగుభాష .. రేవంత్‌ది చావు భాష



- ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అటకెక్కించారు
- ఒక్క హామీ అమలు చేయలేక చతికిల పడ్డారు
- బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు విమర్శలు

**సంగారెడ్డి, ఏప్రిల్ 09 తరంగాలు**

కేసీఆర్‌ది సాగు భాష అయితే.. రేవంత్ రెడ్డిది చావు భాష అని సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు పేర్కొన్నారు. రేవంత్ రెడ్డివి మాటలు తప్ప చేతలు లేవన్నది ప్రజలకు అర్థమయి పోయిందన్నారు. రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన ఏ ఒక్క హామీని అయినా నెరవేర్చారా అని ప్రశ్నించారు. పటాన్‌చెరు

-మిగతా 2 లో

## కోలుకుంటున్న మార్క్ శంకర్

- మరో మూడు రోజులు ఆస్పత్రిలోనే చికిత్స
- కొడుకు ఆరోగ్య పరిస్థితిపై వైద్యులతో పవన్ సంప్రదింపులు
- మార్క్ ఫోటోను విడుదల చేసిన కుటుంబ సభ్యులు



**అమరావతి, ఏప్రిల్ 09 తరంగాలు**

ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ చిన్నకుమారుడు మార్క్ శంకర్ పవనోవిచ్ ఇప్పుడిప్పుడే కోలుకుంటున్నాడు. సింగపూర్‌లోని స్కూల్లో చోటు-చేసుకున్న అగ్నిప్రమాదంలో మార్క్ శంకర్ గాయపడ్డ సంగతి తెలిసిందే. ఈ ప్రమాదంలో చిన్నారి

-మిగతా 2 లో

తరంగాలు Tharangalu Daily News Paper RNI. TELTEL/2022/83463

# దేశానికి ఆదర్శంగా తెలంగాణ కులగణన

(మొదటి తరువాయి)

ఉన్నారన్న లెక్క తేలాల్సి ఉందన్నారు. ఏం సంస్థలలో దళితులు, ఆదివాసీలు, ఇతర వెనకబడిన వర్గాలకు వారి వాటా దక్కడం లేదన్నారు. ఆదానీ, అంబానీ కంపెనీల ఉద్యోగుల జాబితా తీస్తే కూడా ఇది తెలుస్తుందన్నారు. ఇకపోతే రాజ్యాంగమే కాంగ్రెస్ ఆత్మ అని, దానిని పరిరక్షించుకునేందుకు మనమంతా కలసి పోరాడాలని అన్నారు. బీజేపీ, ఆర్ఎస్ఎస్ మత స్వేచ్ఛ మీద దాడి చేస్తున్నాయని రాహుల్ గాంధీ అన్నారు. అహ్మదాబాద్‌లో జరిగిన 84వ కాంగ్రెస్ సమావేశంలో రాహుల్ గాంధీ ప్రసంగించారు. మోడీ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేశారు. రాజ్యాంగం, మన ఐడియాలజీ అని, దానిని మనమే కాపాడుకోవాలన్నారు. కాంగ్రెస్ ఐడియాలజీ రాజ్యాంగమని.. అందుకే బీజేపీ ధ్వంసం చేస్తోందని ఆరోపించారు. కాంగ్రెస్ కార్యకర్తలు మన రాజ్యాంగాన్ని కాపాడాలని పిలుపునిచ్చారు. ఇది తన బాధ్యత అన్నారు. బీజేపీ తమ వ్యవస్థ మీద దాడి చేస్తుందని రాహుల్ గాంధీ అన్నారు. తెలంగాణాలో కులగణ అంశంపై స్పందించారు. కులగణనపై మంచి స్పందన వచ్చిందన్నారు. మైనార్టీలు, ఆదివాసులు, గిరిజనుల కోసం కాంగ్రెస్ పని చేస్తుందన్నారు. జాతీయ జన గణన చేసే వరకు పోరాటం చేస్తామన్నారు. తెలంగాణలో కుల గణనపై రేవంత్ రెడ్డి నాకు వివరించారు. తెలంగాణలో ఓసీలు, బీసీలు మైనార్టీలు ఎంత అనేది తేలింది. తెలంగాణ లో విప్లవాత్మక నిర్ణయం తీసుకున్నాం. దేశానికే ఆదర్శంగా నిలిచాం. రాష్ట్రంలో ఓబీసీలు, దళితులు, ఆదివాసులకు సరైన ప్రాతినిధ్యం లేదని స్పష్టమైంది. బీసీల రిజర్వేషన్లు పెంచుతూ తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి బిల్లు కేంద్రానికి పంపారు. రేవంత్‌రెడ్డి పంపిన బిల్లుపై కేంద్రం ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు. తెలంగాణలో కులగణనను విజయవంతంగా నిర్వహించారు. కులగణన ఆధారంగా రిజర్వేషన్లు పంచేందుకు ప్రయత్నం చేస్తున్నాం. కులగణన వల్ల దేశంలో బీసీల సంఖ్య ఎంతో తెలుస్తుంది. కులగణన విషయంలో తెలంగాణ దేశానికి మార్గం చూపింది. రిజర్వేషన్లపై 50 శాతం పరిమితి అంశాన్ని తొలగిస్తాం. తెలంగాణలో 90 శాతం బీసీ, ఎస్సీ, ఎస్టీలే ఉన్నారు. తెలంగాణ సంపదలో మాత్రం బీసీ, ఎస్సీ, ఎస్టీలకు తగిన భాగస్వామ్యం లేదు. వారి జనాభాకు అనుగుణంగా సంపదలోనూ తగిన వాటా అవసరం' అని రాహుల్ గాంధీ అన్నారు. దేశ జనాభాలోని 90 శాతం మంది జనాభాకు సరైన ప్రాతినిధ్యం లేదు. 90 శాతం మంది జనాభా అవకాశాలను లాగేసుకున్నారు. మీరందరూ లేకుండానే భారత్ జోడో యాత్ర రాహుల్ గాంధీ చేయగలడా? అని ప్రశ్నించారు. మహాత్మ గాంధీ, జవహర్ లాల్ నెహ్రూ, సర్దార్ పటేల్, అంబేద్కర్, గురునానక్, కబీర్ ఆలోచనల రూపం భారత రాజ్యాంగం అని రాహుల్ గాంధీ అన్నారు. భారత రాజ్యాంగం 75 ఏళ్ల నాటి పుస్తకంగా భావించరాదని.. వేలాది సంవత్సరాలుగా భారత దేశ ప్రజల ఆలోచన విధానమే భారత రాజ్యాంగం అని స్పష్టం చేశారు. రాజస్థాన్ లో సీఎల్పీ నేత దళితుడని.. గుడిలోకి వెళ్లనివ్వకుండా అడ్డుకున్నారన్నారు. ఆయన గుడికి వెళ్లిన పాపానికి గుడిని శుభ్రం చేశారని అన్నారు. ఇది బిజెపి ఆలోచనా విధానామని, కానీ తమ కార్యకర్తలు దళితులు, ఆదివాసులు అందరికీ గౌరవం ఇస్తారని చెప్పారు. దేశ సమస్యలు తీర్చాలంటే.. దేశాన్ని ఎక్స్‌రే తీయాలని కాంగ్రెస్ అగ్రనేత అన్నారు. దళితులు, ఆదివాసీల సమస్యలపై దృష్టిపెట్టాలన్నారు. దళితులు, ఆదివాసీలకు న్యాయం జరుగుతోందా అనే ప్రశ్న తలెత్తుతోందన్నారు. వారి సమస్యలను పరిష్కరించేం దుకు కేంద్ర ప్రభుత్వం సిద్ధంగా లేదని రాహుల్ విమర్శించారు. చనిపోయాక నా గురించి ప్రజలు ఏం ఆలోచిస్తారనేది అనవసరం. నేను అనుకున్న పనులు పూర్తి చేశాక ప్రజలు మరిచిపోయినా నాకు అభ్యంతరం లేదు. ప్రభుత్వరంగ సంస్థలను ప్రధాని మోదీ ఒక్కొక్కటిగా విక్రయిస్తున్నారు. ఇద్దరు వ్యాపారవేత్తలకే వాటిని అప్పగిస్తున్నారు. ఎయిర్‌పోర్టులు, గనులు, సిమెంట్, స్టీల్ సహా కీలక పరిశ్రమలన్నీ ఓ పారిశ్రామికవేత్తకే కట్టబెడుతున్నారు. మహారాష్ట్ర ఎన్నికల్లో భాజపా అక్రమాల ద్వారా గెలిచింది. అక్కడ ఓటరు జాబితా కోరితే ఇంతవరకు ఇవ్వలేదన్నారు. ఆర్ఎస్ఎస్, భాజపా రోజూ రాజ్యాంగాన్ని ఉల్లంఘిస్తూనే ఉన్నాయి. దేశంలో కులగణన చేపట్టాలని ప్రధాని మోదీని కోరాం. దీనికి ప్రధాని సహా ఆర్ఎస్ఎస్ తిరస్కరించింది. లౌకిక భావనకు ఆర్ఎస్ఎస్ వ్యతిరేకం అని రాహుల్ వ్యాఖ్యానించారు. ఇకపోతే మోడీకి అత్యంత సన్నిహితుడైన ట్రంప్ టారిఫ్‌లతో ఆర్థిక ఉత్పాతం దూసుకు వస్తోందని హెచ్చరించారు. బంగ్లా తాత్కాలిక సారథితో సమావేశంలోనూ మోడీ నోరు మెదపలేదని అన్నారు. ఎప్పుడూ తనగురించి గొప్ప చెప్పుకునే మోడీ తన దారేందో చెప్పరని, కానీ ఇందిరా ఓ సమయంలో తనది భారత్ దారని గర్వంగా చెప్పారని గుర్తు చేశారు. ఈ వేదికపై సోనియా, అంబికా సోనీ, ఖర్గే, కెసి వేణుగోపాలు, సిఎం రేవంత్ రెడ్డి, భట్టి విక్రమార్క తదితరులు పాల్గొన్నారు.

# మోడీ దేశానికి తీవ్ర నష్టం

(మొదటి తరువాయి)

సమయమొచ్చిందన్నారు. యువతకు గాంధీ బాటలో నడుస్తూ.. మోదీ, గాడ్సేలను ఓడించాలని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ అంటే ప్రధాని మోదీకి భయం..మోదీ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడతాడనే లోక్‌సభలో రాహుల్ గాంధీకి మైక్ ఇవ్వలేదని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలిస్తామని అధికారంలోకి వచ్చిన బీజేపీ ప్రభుత్వంలో మోదీకి, అమిత్ షాకు ఉద్యోగాలు వచ్చాయి తప్ప.. నిరుద్యోగ యువతకు ఒక్క ఉద్యోగం కూడా రాలేదని రేవంత్ రెడ్డి విమర్శించారు. నెహ్రూ నేతృత్వంలో పటేల్ నిజాం నుంచి తెలంగాణకు విముక్తి కలిగించారు. తెలంగాణ రాష్ట్రం ఇచ్చింది సోనియాగాంధీ.. దేశాన్ని విభజించడమే మోదీ లక్ష్యం అందుకే తెలంగాణలో బీజేపీని, మోదీని అడుగు పెట్టనివ్వం అని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. కాంగ్రెస్ గాంధీ సిద్ధాంతాలను ముందుకు తీసుకెళ్తుంది.దేశ యువత ఏకమై మోదీకి వ్యతిరేకంగా పోరాటం చేయాల్సిన -టైం వచ్చిందన్నారు సీఎం రేవంత్ రెడ్డి. దేశంలో కుల గణన చేపట్టిన తొలి రాష్ట్రం తెలంగాణే అని గర్వంగా తెలిపారు. రాష్ట్రంలోని కుల గణనను తాము విజయవంతంగా పూర్తి చేశామని, అదే తరహాలో దేశవ్యాప్తంగా కూడా జనాభా గణనతో పాటు కుల గణన జరగాల్సిన అవసరం ఉందన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే రాహుల్ గాంధీ ఇచ్చిన హామీ ప్రకారం 21 వేల కోట్ల వ్యవసాయ రుణాలను మాఫీ చేశామని వెల్లడించారు. రైతులపై భారం తగ్గించేందుకు ప్రభుత్వం చేపట్టిన ఈ నిర్ణయం ఎంతో ఉపయోగపడుతుందని చెప్పారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీపాలనలో దేశానికి అభివృద్ధి కన్నా మోసం ఎక్కువగా జరిగిందని ఆరోపించారు. రాహుల్ గాంధీతో కలిసి గాంధీ పరివారమంతా పనిచేయాలని రేవంత్ పిలుపునిచ్చారు. ప్రజాస్వామ్యం, సమానత్వం, నైతికత కోసం పోరాడే నాయకుడిగా రాహుల్ గాంధీని ఆదరించాలని కోరారు. కాగా మోడీ పరివారాన్ని గాడ్సే పరివారంగా అభివర్ణించి తీవ్ర విమర్శలు చేశారు.

# పెట్రోల్ ధరలతో కేంద్రం ఆర్థిక దోపిడీ

దేశ ఆర్థిక వ్యవస్థ పురోగతికి గణనీయంగా సహకరిస్తున్న తెలంగాణ వంటి రాష్ట్రాలు నిధుల కొరతతో అల్లాడుతుంటే అక్రమంగా వసూలు చేస్తున్న సెస్సులతో సమకూరుతున్న ఆదాయంతో కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాలపై పెత్తనం చెలాయిస్తుందన్నారు. ఆకాశాన్నంటుతున్న పెట్రో ధరలపై కేంద్ర పెట్రోలియం,సహజ వాయువు మంత్రి హర్దీప్ సింగ్ పూరీకి బహిరంగ లేఖ రాసిన కేటీఆర్, ఇంధన ధరల్లో ప్రపంచంలోనే అత్యంత ఖరీదైన దేశాల్లో ఒకటిగా మనదేశం నిలిచిందని విమర్శించారు. భూటాన్, పాకిస్తాన్, ఆర్థిక సంక్షోభంలో కూరుకుపోయిన శ్రీలంకలో కూడా పెట్రో, డిజిల్, ఎల్‌పీజీ ధరలు భారత్‌లో కంటే చౌకగా ఉన్నాయని ఎద్దేవా చేశారు. ఎల్పిజీ సిలిండర్ ధర రూ. 1,100 దాటడం పేద, మధ్యతరగతి ఆడపడుచులకు భరించలేని భారంగా మారిందన్నారు కేటీ-ఆర్. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఉజ్వల యోజన ఒక క్రూరమైన జోక్‌గా మారిందన్నారు. ఒకప్పుడు ఉజ్వల యోజన కింద సిలిండర్లు తీసుకున్న మహిళలు, పెరిగిన గ్యాస్ ధరలతో మళ్లీ కట్టెలపైనే వంట చేస్తున్నారని చెప్పారు. గతంలో అంతర్జాతీయంగా క్రూడ్ ఆయిల్ ధరలు 100 డాలర్లు దాటినప్పుడు కూడా ఇప్పటితో పోలిస్తే దేశంలో ఇంధన ధరలు తక్కువగా ఉన్నాయని, ఇప్పుడు క్రూడ్ ధరలు తగ్గినప్పటికీ ప్రజలపై భారం పెంచడం దేనికి సంకేతమని కేటీఆర్ ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వంలోని మంత్రులతో పాటు బిజెపి నేతలు అంతా గతంలో పెట్రో ధరలు తగ్గించమని ఆందోళన కార్యక్రమాలు చేసిన విషయాన్ని కేటీఆర్ తన లేఖలో ప్రస్తావించారు. కేంద్రం పెంచుతున్న పెట్రోల్ గ్యాస్ ధరల వలన పేద ప్రజల జేబులు ఖాళీ అవుతుండగా ఆయిల్ కంపెనీలకు వేలకోట్ల రూపాయలు చేరుతున్నాయన్నారు. ఎన్నికల సమయంలో ధరలు స్థిరంగా ఉంచి, ఓట్లు- పండగ అయిపోగానే పెంచడం ప్రజల్ని వంచించడమే అని కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. మినిమం గవర్నమెంట్, మాక్సిమం గవర్నన్స్ అన్న కేంద్ర ప్రభుత్వ నినాదం 'మాక్సిమం టాక్సేషన్, మినిమం రిలీఫ్'గా మారిందని విమర్శించారు. మోడీ చెప్పిన 'అచ్ఛే దిన్' అంటే ఈఎంఐలు కట్టలేక, ఇంధన బిల్లుల భారం భరించలేక మిడిల్ క్లాస్ సతమతమవడం, సిలిండర్ తెచ్చుకోవాలా? సరుకులు కొనుక్కోవాలా? అన్న మీమాంసలో పేదలు ఉండిపోవడం, రాష్ట్రాలు తమ స్వయంప్రతిపత్తిని కోల్పోవడమేనా అని కేటీఆర్ పశ్నించారు. దేశంలోని కోట్లాది ప్రజల తరపున రాసిన ఈ లేఖలో, ప్రజల తరపున కొన్ని డిమాండ్లను కేంద్రమంత్రి ముందు కేటీఆర్ ఉంచారు.

## కేసీఆర్‌ది సాగుభాష .. రేవంత్‌ది చావు భాష

(మొదటి తరువాయి)

నియోజకవర్గ ఇంచార్జి ఆదర్శ్ రెడ్డి పాదయాత్ర అనంతరం బుధవారం సిద్ధి వినాయక దేవాలయంలో నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమానికి మాజీ మంత్రి హరీష్ రావు హాజరయ్యారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడుతూ.. ఈ రోజు రాష్ట్రమంతా కూడా కేసీఆర్ వైపు చూస్తున్నది. ఏడాది పాలనలో ప్రజలకు పాలేవో,నీళ్ళేవో అర్థం అయిపోయింది. నో ఎల్ఆర్ఎస్ అని అన్నారు కానీ ఇప్పుడు ఎల్ఆర్ఎస్ ముక్కుపిండి వసూలు చేస్తున్నారు. మేము వస్తే ఫార్మాసిటీ భూములన్ని రైతులకు వాపసిస్తామని అన్నారు. ఇప్పుడేమో 16 వేల ఎకరాలు ఫార్మా సిటీ కోసం స్వీకరిస్తామని ప్రకటించారని హరీశ్‌రావు గుర్తు చేశారు. కేసీఆర్‌ది సాగు భాష అయితే రేవంత్ రెడ్డిది చావు భాష. కేసీఆర్ ఎప్పుడు మాట్లాడిన మిషన్ కాకతీయ కింద చెరువులు బాగు చేయాలి అనేది. ప్రాజెక్టుల నిర్మాణం చేసి రైతులకు నీళ్లు అందించాలని చెప్పేది. రేవంత్ రెడ్డి మాట్లాడితే పేగులు మెడలో వేసుకుంటా, తొక్కుతా చంపుతా తొడలదర కొడతా ఇలాంటి భాష రేవంత్ రెడ్డిది. ఢిల్లీలో కూడా రేవంత్ రెడ్డి పని అయిపోయింది. ఢిల్లీలో బిసి సభకు రాహుల్ గాంధీని తీసుకొని వస్తా పార్లమెంట్‌లో బిల్లు ఆమోదింపజేస్తానని అన్నాడు. వీళ్ళ పార్టీ నాయకుడు రాహుల్ గాంధీ ఢిల్లీలో ఉండి కూడా ధర్నాకు రాలేదు. రాహుల్ గాంధీ, సోనియాగాంధీ మరుసటి రోజు రేవంత్ రెడ్డి లేకుండా పిసిసి అధ్యక్షులతో ఉపముఖ్యమంత్రితో ఫోటోలు దిగారని హరీశ్‌రావు గుర్తు చేశారు.

## ఏదో ఒకరోజు మోడీ దేశాన్ని అమ్మేస్తారు

(మొదటి తరువాయి)

'దేశ ఆర్థిక వ్యవస్థలో గుత్తాధితప్యం నెలకొల్పబడుతోంది. ప్రభుత్వ ఆస్తులను ప్రైవేటు వ్యక్తులకు అప్పగిస్తున్నారు. ఇడబ్ల్యుఎస్ రిజర్వేషన్ దెబ్బతింది. వారు బలహీన వర్గాల వారికి ఉద్యోగాలు ఇవ్వడం లేదు. వారు ప్రభుత్వరంగాన్ని ఒక్కొక్కటిగా అమ్మేస్తూ.. తమ స్నేహితులకు సహాయం చేస్తున్నారు. ఇదే కొనసాగితే.. మోడీ ఏదో ఒకరోజు ఈ దేశాన్ని అమ్మేస్తారు. పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ నిర్మించిన ప్రభుత్వ రంగ కర్మాగారాలను నాశనం చేస్తున్నారు. మీరు, నేను దేశం కోసం ఏం చేస్తున్నాం? భవిష్యత్ తరాలకు మనం ఏమి ఇవ్వాలనుకుంటున్నాము? కాంగ్రెస్‌ను దుర్భాలాషలాడడం తప్ప మోడీ దగ్గర వేరే సమాధానాలు లేవు అని ఆయన అన్నారు. నేడు ఎన్నికల సంస్థలు కూడా వారి నియంత్రణలోకే వెళ్లాయి. ప్రభుత్వం ప్రతిదానిలో జోక్యం చేసుకుంటూ తన ఆధిపత్యాన్ని ప్రదర్శిస్తోంది. ఎన్నికల్లో మోసాలు జరుగుతున్నాయి. ఎలక్ట్రానిక్ టెక్నాలజీ అభివృద్ధి చెందడంతో.. ప్రపంచంలోని అభివృద్ధి చెందిన దేశాలు ఇవిఎంలను వదిలి బ్యాలెట్‌పేపర్స్ వైపు మళ్లాయి. ప్రపంచంలో ఇవిఎంలు ఎక్కడా అందుబాటులో లేవు. దేశంలో 140 కోట్ల మంది ప్రజాస్వామ్యాన్ని నమ్ముతారు. ఇప్పుడో లేక తరువాతో.. ఈ దేశ యువత మనకు ఇవిఎంలు వద్దు.. బ్యాలెట్ పేపర్లు కావాలని నినదిస్తారు అని ఖర్గే అన్నారు.

## భారతదేశంలో జైన మతం విడదీయలేని బంధం

(మొదటి తరువాయి)

కార్యక్రమంలో పాల్గొని ఆయన మాట్లాడారు. ప్రాచీన మతానికి చెందిన సంప్రదాయాన్ని, వారసత్వాన్ని, ప్రబోధనలను రక్షించేందుకు కేంద్ర ప్రభుత్వం కట్టు-బడి ఉందని మోదీ తెలిపారు. పార్లమెంట్ బిల్డింగ్ లో జైన తీర్థంకరుల విగ్రహాలు ఉన్నట్లు- చెప్పారు. జైన మతంలో ఉన్న అనేకాంతవాదం గురించి ఆయన ప్రస్తావించారు. నిజం అనేది అనేక రూపాల్లో వ్యక్తం అవుతుందన్నారు. జైన మతంలో ఒకరిపై ఒకరు ఆధారపడుతారన్న వాస్తవాన్ని గుర్తింపు ఉందని, అందుకే వాళ్లు స్వల్ప స్థాయిలో కూడా హింసను ఆమోదించరన్నారు. శాంతి, సామర్యం, పర్యావరణ పరిరక్షణలో ఇదే కీలకం అన్నారు. భారతీయ ఆధ్యాత్మిక వైభవానికి జైన సాహిత్యం వెన్నుముకగా నిలుస్తుందన్నారు.

## సైబర్ ఫ్రాడ్ నేరాలపై ప్రత్యేక దృష్టి

(మొదటి తరువాయి)

గంజాయి, డ్రగ్స్ నియంత్రణ కోసం నార్కోటిక్స్ బ్యూరో ఏర్పాటుచేసినట్లు వెల్లడించారు. పరిశ్రమల్లో మహిళా ఉద్యోగుల రక్షణ కోసం షీ టీ-మ్‌ను ఏర్పాటు చేయడం, వారి ప్రయాణ సౌకర్యార్థం షీ షటిల్ బస్సులు అందుబాటులోకి తేవడం వంటి చర్యలను వివరించారు. తెలంగాణ వాణిజ్య, పరిశ్రమల సమాఖ్య ఆధ్వర్యంలో మెరుగైన పోలీస్ నిఘా , ప్రజా భద్రతపై రాష్ట్ర డీజీపీ జితేందర్‌తో కీలక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో సాంకేతిక పోలీసింగ్, సైబర్ భద్రత, మహిళా ఉద్యోగుల రక్షణ, ప్రభుత్వ-ప్రైవేట్ రంగాల భద్రతా సహకారంపై చర్చ జరిగింది. ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న డీజీపీ జితేందర్ మాట్లాడుతూ, ప్రభుత్వ-ప్రైవేట్ రంగాల మధ్య భద్రత విషయంలో అంతరాన్ని తగ్గించడమే ఈ సమావేశ ఉద్దేశం అన్నారు. పరిశ్రమల భద్రతకు అధిక ప్రాధాన్యత ఇస్తామని చెప్పారు. వేధింపులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటు-న్నామన్నారు. గత ఐదేళ్లలో తెలంగాణ ప్రభుత్వం పోలీస్ శాఖకు రూ.800 కోట్లు మంజూరు చేసినట్లు- జితేందర్ తెలిపారు. 100 డయల్ సేవలు మెరుగు పడటంతోపాటు పోలీస్ పనితీరు దేశంలోనే కాక, అంతర్జాతీయంగా ప్రశంసలందుకుంటోందని పేర్కొన్నారు. తెలంగాణలో అన్ని రంగాల అభివృద్ధి పోలీస్ భద్రతపై ఆధారపడి ఉంది. శాంతి భద్రతలను కాపాడడంలో మా బాధ్యతను నిజాయితీగా నిర్వర్తిస్తున్నాం, అని డీజీపీ జితేందర్ తెలిపారు.

## కీలక వడ్డీరేట్లను సవరించిన ఆర్‌బీఐ

(మొదటి తరువాయి)

గవర్నర్ సంజయ్ మల్హోత్రా బుధవారం వెల్లడించారు. దీంతో రెపో రేటు 6.25 శాతం నుంచి 6 శాతానికి దిగొచ్చింది. ఈ ఏడాది ఫిబ్రవరిలోనూ కీలక వడ్డీరేట్లను కేంద్ర బ్యాంకు 25 బేసిస్ పాయింట్లు- తగ్గించిన సంగతి తెలిసిందే. ద్రవ్య పరపతి విధాన సమీక్ష నిర్ణయాలను ఆర్బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా వెల్లడించారు. రెపో రేటుపై 25 బేసిస్ పాయింట్లు- తగ్గించినట్లు- ఆయన వెల్లడించారు. దీంతో గృహరుణాలపై వడ్డీ రేట్లు తగ్గే అవకాశాలు ఉన్నాయి. రెపోరేటును 6.25 శాతం నుంచి 6 శాతానికి తగ్గించినట్లు ఆర్బీఐ గవర్నర్ తెలిపారు. రెపో రేటు- తగ్గించడం వల్ల .. బ్యాంకులపై రుణభారం తగ్గనున్నది. దీని వల్ల బ్యాంకులు కూడా కస్టమర్లకు తక్కువ రేటుకే వడ్డీ ఇచ్చే అవకాశాలు ఉంటాయి. ఫలితంగా రుణాలపై ఈఎంఐలు తగ్గే ఛాన్సు ఉన్నట్లు అంచనా వేస్తున్నారు. రెపో రేటను 6 శాతానికి తగ్గించాలని ద్రవ్య పరపతి విధాన కమిటీ ఏకగ్రీవంగా నిర్ణయించినట్లు- ఆర్బీఐ గవర్నర్ మల్హోత్రా తెలిపారు. తగ్గింపు నిర్ణయానికి మానిటరీ పాలసీ కమిటీ ఏకగ్రీవంగా ఆమోదం తెలిపినట్లు ఆర్‌బీఐ గవర్నర్ వెల్లడించారు. ఈ సందర్భంగా స్థిర విధానం నుంచి సర్దుబాటు వైఖరికి మరాలని కమిటీ నిర్ణయించినట్లు తెలిపారు. వడ్డీరేటు తగ్గింపుతో గృహ, వాహన, ఇతర రుణాల వడ్డీరేట్లు తగ్గే అవకాశం ఉంది. ప్రస్తుతం నెలకొన్న ఆర్థిక అనిశ్చితులు పెట్టుబడులు, వినిమయంపై ప్రతికూల ప్రభావం చూపించ నున్నాయి. ఫలితంగా వృద్ధి రేటు నెమ్మదించొచ్చని కూడా గవర్నర్ అభిప్రాయపడ్డారు. అధిక సుంకాలతో ఎగుమతులపై తీవ్ర ప్రభావం పడనుంది. తయారీ రంగం పునరుద్ధరిస్తున్న సంకేతాలు కన్పిస్తున్నాయి. 2025-26 ఆర్థిక సంవత్సరంలో వృద్ధి రేటు- 6.5శాతంగా నమోదయ్యే అవకాశాలున్నాయి. తొలి త్రైమాసికంలో 6.5శాతం, రెండో త్రైమాసికంలో 6.7శాతం జీడీపీ నమోదవ్వొచ్చని అంచనా. మూడు, నాలుగు త్రైమాసికాల్లో వృద్ధిరేటు వరుసగా 6.6శాతం, 6.3శాతం ఉండొచ్చని అభిప్రాయపడ్డారు. ఆహార పదార్థాల ధరలు తగ్గుముఖం పడుతుండటంతో 2025-26 ఆర్థిక సంవత్సరంలో ద్రవ్యోల్బణం 4శాతానికి దిగి రావొచ్చని అంచనా.

## కోలుకుంటున్న మార్క్ శంకర్

(మొదటి తరువాయి)

మార్క్ కాళ్లు, చేతులకు గాయాలు కాగా, ఊపిరితిత్తుల్లోకి పొగ చేరింది. ప్రస్తుతం అతడు సింగపూర్‌లోని ఒక ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఈ విషయం తెలుసుకున్న పవన్ కళ్యాణ్ అప్పటికప్పుడు సింగపూర్‌కి బయలుదేరి వెళ్లగా.. పవన్ తర్వాత మెగాస్టార్ చిరంజీవి ఫ్యామిలీ కూడా మార్క్‌ని చూడడానికి వెళ్లారు. అయితే తాజాగా మార్క్ శంకర్ ఆసుపత్రిలో కోలుకుంటున్నట్లు ఫొటోను కుటుంబసభ్యులు విడుదల చేశారు. ఈ ఫొటోలో మార్క్ విజయానికి సంకేతం చూపిస్తున్నట్లుగా పోజ్ ఇచ్చాడు. కాగా ఇందుకు సంబంధించిన ఫొటో ప్రస్తుతం వైరల్‌గా మారింది. మరోవైపు మార్క్ పూర్తిగా కోలుకోవడానికి మూడు రోజులు పట్టనున్నట్లు సమాచారం. గత రాత్రి హైదరాబాద్ నుంచి సింగపూర్‌కు పవన్ కళ్యాణ్ సహా చిరంజీవి దంపతులు వెళ్లారు. పవన్ కళ్యాణ్ నేరుగా ఆసుపత్రికి చేరుకొని మార్క్‌ను కలిశారు. చేతులు, కాళ్లకు కాలిన గాయాలు కావడంతో పాటు, ఊపిరితిత్తులకు పొగ చేరడంతో అత్యవసర వార్డులో చికిత్స అందిస్తున్నట్లు తెలుస్తోంది. అక్కడ వైద్యులు, అధికారులతో పవన్ కళ్యాణ్ ఇప్పటికే మాట్లాడారు. మార్క్ కోలుకుంటున్నాడని, ఊపిరితిత్తుల దగ్గర పొగ చేరడంతో ఆ కారణంగా తలెత్తే ఆరోగ్యపరమైన ఇబ్బందుల గురించి పరీక్షలు చేస్తున్నామని వారు పవన్ దృష్టికి తీసుకొచ్చారు. మూడు రోజుల పాటు వైద్యుల పర్యవేక్షణలోనే మార్క్‌కు పరీక్షలు చేయాల్సి ఉంటుందని ఆసుపత్రి వైద్యులు వెల్లడించారు. అయితే, తాజాగా మార్క్ శంకర్‌కు సంబంధించిన ఒక ఫోటో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఆ ఫోటోలో మార్క్ కాళ్లకు గానీ, చేతులకు గానీ ఇబ్బంది పెట్టే అంత గాయాలు అయితే కనిపించడం లేదు. మోచేతి దగ్గర ఒక కట్టుతో పాటు, ముఖానికి ఆక్సిజన్ సిలిండర్‌తో మార్క్ కనిపిస్తున్నాడు. రెండు చేతులతో థమ్సప్ చూపిస్తూ, తాను బాగానే ఉన్నానని చెప్పే ప్రయత్నం చేస్తున్నట్టు కనిపిస్తోంది.

## పేదవాడి ఆకలి తీర్చేందుకు ప్రభుత్వం తీసుకున్న ప్రతిష్టాత్మక నిర్ణయం సన్న బియ్యంపంపిణీ

-17వ వార్డు మాజీ కౌన్సిలర్ షేక్ ఏజాస్.



**కల్వకుర్తి. ఏప్రిల్09 తరంగాలు ప్రతినిధి**
కాంగ్రెస్ పాలనలో రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా నిరుపేద ప్రజలకు పంపిణీ చేస్తున్న సన్న బియ్యం పథకం గొప్ప వరం లాంటిదని మాజీ కౌన్సిలర్ షేక్ ఏజాస్ పేర్కొన్నారు.బుధవారం కల్వకుర్తి పట్టణంలోని 17వ వార్డు రేషన్ షాపులో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని స్థానిక మాజీ కౌన్సిలర్ షేక్ ఏజాస్ అర్హులైన లబ్ధిదారులతో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజల సంక్షేమ అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు.కాంగ్రెస్ పాలనలో అర్హులైన ప్రతి గడపకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతాయని ఈ సందర్భంగా ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో లబ్ధిదారులు కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## పెంచిన వంట గ్యాస్ ధరలను తగ్గించాలి

-సిపిఐ నియోజకవర్గ ఇంచార్జి పులిజాల పరశురాములు



**కల్వకుర్తి. ఏప్రిల్ 9. తరంగాలు ప్రతినిధి**
కల్వకుర్తి పట్టణం మహబూబ్ నగర్ చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహం ముందు బుధవారం ఉదయం కేంద్ర ప్రభుత్వం పెంచిన పెట్రోల్ డీజిల్ వంట గ్యాస్ ధరలను తగ్గించాలని సిపిఐ మండల కమిటీ ఆధ్వర్యంలో నిరసన తెలిపారు.ఈ సందర్భంగా సిపిఐ నియోజకవర్గ ఇంచార్జి పులిజాల పరశురాములు మాట్లాడుతూ కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలకు ఇచ్చిన హామీలను మరిచిపోయి పెట్రోలు డీజిల్ వంటగ్యాస్ ధరలను పెంచి సామాన్య ప్రజలపై భారం మోపుతుందని అన్నారు. పెట్రోల్ డీజిల్ కు రెండు రూపాయలు, వంట గ్యాస్ పై 50 రూపాయలు పెంచి పేద ప్రజలనునిండాముంచుతుందని అన్నారు. ఇప్పటికైనా పెంచిన వంట గ్యాస్ ధరలను తగ్గించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల నాయకులు గడ్డం శ్రీనివాసులు.నేరటి రాజు. రామస్వామి. దుబ్బ ప్రశాంత్. పోలె రాజు. గంజి శివుడు. భూపాల్. మైబు.తదితరులు పాల్గొన్నారు.

## వినికిడి యంత్రం అందజేసిన సింగిల్ విండో డైరెక్టర్ మట్ట వెంకటయ్య గౌడ్



**వెల్దండ. ఏప్రిల్ 9. తరంగాలు ప్రతినిధి**
వెల్దండ మండల కేంద్రానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకుడు అల్లడి రంగయ్యకు సింగిల్ విండో డైరెక్టర్ మట్ట వెంకటయ్య గౌడ్ 25 వేల రూపాయలు వెచ్చించి వినికిడి యంత్రాన్ని బహుకరించారు.గత కొంతకాలంగా వినికిడి సమస్యతో బాధపడుతున్న ఆయనకు వైద్య పరీక్షలు నిర్వహించి వినికిడి యంత్రాన్ని కొనుగోలు చేసి అందజేశారు.కాంగ్రెస్ పార్టీ నాయకులకు కార్యకర్తలకు ఎల్లప్పుడూ అండగా ఉండడం జరుగుతుందని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ భూపతి రెడ్డి, చెమ్మల తిరుపతిరెడ్డి, కొయ్యల పుల్లయ్య, ఎండి రషీద్, కృపానందం, ఎండి అమీద్, మారేపల్లి శ్రీను, దాసరి మహేష్,గంటల రామకృష్ణ, మనముని రామకృష్ణ, జంగిలి కొండలు,మట్ట నాగార్జున, గోరేటి భరత్, రమేష్, శివరాజ్, భరత్ గౌడ్ పాల్గొనడం జరిగింది.

## ప్లంక్సన్ బ్లూస్ హెయిర్ సెలూన్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు



**జఫర్గడ్ ప్రతినిధి, ఏప్రిల్ 09,(తరంగాలు)**
మండల కేంద్రానికి చెందిన శ్యామ్ మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన ప్లంక్సన్ బ్లూస్ సెలూన్ షాప్ ప్రారంభోత్సవంలో ముఖ్య అతిథిగా విచ్చేసి స్టేషన్ ఘనపూర్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మంచాల ఎల్లయ్య ప్రారంభించారు. అలాగే శ్యామ్ తో అప్యాయంగా మాట్లాడి భవిష్యతులో ఇంకా ఉన్నత స్థానానికి వెళ్లాలని ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో అందుబాటులో ఉన్న ప్రజా ప్రతినిధులు ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు

## మారెమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం





**మహబూబాబాద్ జిల్లా బ్యూరో ఏప్రిల్ 09 తరంగాలు**
మహబూబాబాద్ జిల్లా, మరిపెడ మండలం, మరిపెడ బంగ్లా గ్రామంలో మాకుల గుడిలో మారెమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొన్న ప్రభుత్వ విప్ డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రాంచందర్ నాయక్,మహబూబాబాద్ పార్లమెంటు సభ్యులు పోరిక బలరాం నాయక్,మాజీ ఎమ్మెల్యే,ఎంపీ రామసహాయం సురేందర్ రెడ్డి,రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ మెంబర్ నెహ్రూ నాయక్ మరియు యువ నాయకులు అభినవ్ రెడ్డి. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు పెండ్లి రఘువీరా రెడ్డి,నాయకులు యుగంధర్ రెడ్డి,పట్టణ పార్టీ అధ్యక్షుడు తాజుద్దీన్,తదితరులు పాల్గొన్నారు.

## నిరాశ్రయులకు బియ్యం, నగదు పంపిణీ

-కుటుంబానికి ప్రభుత్వ ఉపాధ్యాయుల సహాయం




**కేసముద్రం, ఏప్రిల్ 09, (తరంగాలు)**
కేసముద్రం మండలంలోని పిక్లా తండా శివారు బోడగుట్ట తండా ఆవాసంలో ఇల్లు కూలి నిరాశ్రయులైన రెండు కుటుంబాలకు అక్కడి పాఠశాల ఉపాధ్యాయులు బియ్యం, నగదు పంపిణీ చేశారు. గాలి దుమారంతో రేకుల ఇండ్లు కూలిపోయి నిరాశ్రయులైన గుగులోతు కల్పన, బానోతు సురేష్ కుటుంబాలకు చేరో 25 కిలోల చొప్పున 50 కిలోల బియ్యం ప్రధాన ఉపాధ్యాయులు డి.వి. రమణ వారి తల్లి ధర్మపురి ప్రమీల, జ్ఞాపకార్థం అందించారు. అలాగే నగదు రూపాయలు 516/- లను ఉపాధ్యాయుడు గనె యాదగిరి, తాత్కాలిక అవసరాల కోసం అందించారు. కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ గుగులోతు నీల, గ్రామ కారోబార్ గూగులోతు నరేష్, రావుల నరసయ్య, తదితరులు పాల్గొన్నారు.

## వడగండ్ల వానతో పంట నష్టపోయిన రైతులు అధైర్యపడొద్దు

-వడగండ్ల వానతో నష్టపోయిన రైతులు అధైర్యపడొద్దని, వారికి కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుంది......,..

-ఎమ్మెల్యే డా.మురళీ నాయక్.





**మహబూబాబాద్ జిల్లా బ్యూరో ఏప్రిల్ 09 తరంగాలు**
బుధవారం మహబూబాబాద్ జిల్లా నెల్లికుదూరు మండలంలోని రాజులకొత్తపల్లి గ్రామాల్లో ఎమ్మెల్యే నష్టపోయిన పంటలను పరిశీలించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అకాలవర్షంతో వరి, మామిడి తోట, మొక్కజొన్న పంటకు నష్టం జరిగిందని, తక్షణమే నష్టం అంచనా వేయాలని అధికారులను ఆదే శించారు. రైతులు కష్టపడి పండించిన వరి,పంటలు చేతికందే. సమయంలో ప్రకృతి వైపరీత్యంతో అపార నష్టం జరిగిందని, అన్నారు ముఖ్యమంత్రి, వ్యవసాయ శాఖ మంత్రితో మాట్లాడి నష్టపోయిన రైతులను ఆదుకునేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు. పదేళ్ళు అధికారంలో ఉన్న వారు నష్టపోయిన రైతులను పట్టించుకున్న పాపాన పోలేదని, ప్రస్తుతం తాము రైతులు నష్టపోకుండా కృషి చేస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు, మండల నాయకులు,మాజీ ప్రజా ప్రతినిధులు, అధికారులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ భూములను కాపాడాలి

-సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు రాపర్తి సోమయ్య



**జఫర్గడ్ ప్రతినిధి, ఏప్రిల్ 09,(తరంగాలు)**
223 నెంబర్ గల ప్రభుత్వ భూమిని అన్యక్రాంతం కాకుండా కాపాడాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాపర్తి సోమయ్య పేర్కొన్నారు. బుధవారం మండల కేంద్రంలోని తాసిల్దార్ శంకరయ్యకు223 ప్రభుత్వ భూమి అన్యక్రాంతం కాకుండా కాపాడాలని సిపిఎం పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో వినతిపత్రాన్ని అందజేశారు. మాట్లాడుతూ 223 ప్రభుత్వ భూమి అని తెలిసి కూడా కొందరు ప్రైవేటు వ్యక్తులు కబ్జా చేసి, పట్టా చేసుకోవాలని చూస్తున్నారని ఉన్నారు. కొందరి అధికారుల వల్ల ప్రైవేట్ వ్యక్తులు వారి అండదండలతో పట్టా చేసుకోవాలని చూస్తున్నారు. అలాంటి అధికారులపై వెంటనే చర్య తీసుకోవాలని ఉద్యోగం నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. 223 ప్రభుత్వ భూమి గుర్తించి హద్దులు నాటి ప్రభుత్వ భూమిగా బోర్డు పెట్టాలని కోరారు. మీరు చర్యలు తీసుకొని పక్షంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పోరాటం చూసి పేద ప్రజలకు పంచుతాము హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి గుండెబోయిన రాజు, మండల కమిటీ సభ్యులు కాట సుధాకర్, యాతం సమ్మయ్య, నక్క యాకయ్య, సాకి నర్సింగ్ ,బంగారు చిరంజీవి, కుమార్, సాంబరాజు తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా ఫాదర్ విన్సెంట్ పెర్రర్ జన్మదిన వేడుకలు



**గణపురం ఏప్రిల్ 09 తరంగాలు**
మండలంలోని నగరంపల్లి గ్రామంలో బుధవారం ఆర్ డి టి వ్యవస్థాపకుడు ఫాదర్ విన్సెంట్ పెర్రర్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. నగరంపల్లి లోని నాయకపోడు ఎస్టీ కాలనీలో కాలనీవాసులు ఆర్ డి టి ప్రతినిధుల సమక్షంలో కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్ డి టి ఆధ్వర్యంలో నిరుపేదలకు అందుతున్న సహాయ సహకారాలను ఈ గుర్తు చేసుకున్నారు. అనంతరం అనాధ పిల్లల కోసం కొంత మొత్తాన్ని ఆర్ డి టి ప్రతినిధులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో సి డి సి నాయకులు పెద్ది ప్రశాంత్ మంగ గోపాల్ మంగరాజు పూజారి సాంబయ్య మేకల సాంబయ్య గుండం సుజాత పూజారి రమ్య తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ ఆరోగ్య కార్యక్రమాలలో జిల్లాను ముందంజలో ఉంచాలి

జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి........ డాక్టర్ బి రవి.






**మహబూబాబాద్ జిల్లా బ్యూరో ఏప్రిల్ 09 తరంగాలు:**
బుధవారం జిల్లా కలెక్టరేట్ లోని ప్రధాన సమావేశ మందిరంలో జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి డాక్టర్ బి రవి మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్స్ (ఎమ్మెల్ హెచ్పిఎస్) తో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా వైద్యాధికారి మాట్లాడుతూ ఆయుష్మాన్ ఆరోగ్యం మందిర్( ఏ ఏ ఎం) సెంటర్లో జరుగుతున్న ఆరోగ్య సేవలు ముఖ్యంగా గర్భిణీ స్త్రీల నమోదు 12 వారంలో చేయాలని, గర్భిణీ స్త్రీలను మొదటి రెండు చెకప్ లు ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారిచే, మూడు నాలుగు చెకప్ లు గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ పంపించాలని, సాధారణ ప్రసవాలను ప్రోత్సహించాలని, నేషనల్ హెల్త్ ప్రోగ్రామ్స్ అన్ని కూడా సర్వేస్ చేసి ఆన్లైన్లో అప్లోడ్ చేయాలని ఆయుష్మాన్ ఆరోగ్యం మంది సెంటర్ లో జరిగే సేవలు అన్ని ముందంజలో ఉంచాలని, పుట్టిన దగ్గరి నుంచి ఐదు సంవత్సరాలు పిల్లలందరికీ కూడా టీకాలు అందరికీ పడేలా చూడాలని, 30 సంవత్సరాల పైబడిన వారందరికీ బీపీ, షుగర్, క్యాన్సర్ సంబంధించిన పరీక్షలు చేయించుకోనేలాగా ప్రజలలో అవగాహన కల్పిస్తూ, ప్రతి ఒక్కరికి ఆ బా కార్డ్ అకౌంట్ క్రియేట్ చేయాలని, జిల్లాను ముందంజలో ఉంచాలని కోరారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ డి ఎం హెచ్ ఓ డాక్టర్ ప్రమీల, డాక్టర్ సుధీర్ రెడ్డి, ప్రోగ్రామ్ ఆఫీసర్స్ డాక్టర్ నాగేశ్వరరావు, డాక్టర్ లక్ష్మీనారాయణ,డాక్టర్ సారంగం, డిపిఎం నీలోహన, హెల్త్ ఎడ్యుకేటర్స్ కె వి రాజు, గీత, డిడియం సౌమిత్,రాజ్ కుమార్, సబ్ యూనిట్ ఆఫీసర్ రామకృష్ణ, మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్స్ పాల్గొన్నారు.

# నూతన వధూవరులను దీవించిన చిలువేరు సమ్మయ్య గౌడ్



**కేసముద్రం, మార్చి 09, (తరంగాలు)**
కేసముద్రం మునిసిపాలిటీ ఎస్టి కాలనీ సబ్స్టేషన్ తండాకి చెందిన వాంకుడోత్ దివ్య-సుక్య దంపతుల కుమార్తె కావ్య వివాహం పెళ్లి కుమారుడు అశోక్ తో జరగగా ఈ వివాహ మహోత్సవ వేడుకకు గోపా డివిజన్ అధ్యక్షులు సమ్మి గౌడ్ ఫౌండేషన్ చైర్మన్ కేసముద్రం మండల కాంగ్రెస్ నాయకులు చిలువేరు సమ్మయ్య గౌడ్ హాజరై నూతన వధూవరులను అక్షింతలు వేసి వారి దాంపత్య జీవితం నిండు నూరేళ్లు చల్లగా ఉండాలని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో రవీందర్,వీర్య,రాజా లాల్ సింగ్,రమేష్ నాయక్,రవి,సురేష్, కొండేటి కళాధర్,సురేష్ గౌడ్,సహస్ర రాజ్ తదితరులు పాల్గొన్నారు.

# కేసముద్రం మహాలక్ష్మి ట్రేడింగ్ కంపెనీలో చోరీ

అర్ధరాత్రి అదును చూసి కన్నం




**కేసముద్రం, ఏప్రిల్ 09, (తరంగాలు)**
కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలోని మార్కెట్ ప్రధాన రహదారిలో ఉన్నటువంటి మహాలక్ష్మి ట్రేడింగ్ కంపెనీలో మంగళవారం (బుధవారం) అర్ధరాత్రి రెండు గంటల ప్రాంతంలో గుర్తుతెలియని వ్యక్తి చోరీకి పాల్పడ్డాడు. ట్రేడింగ్ కంపెనీ యజమాని గార్లపాటి ప్రమోద్, ఫిర్యాదు మేరకు కేసముద్రం ఎస్సై మురళిదర్ రాజ్ తన సిబ్బందితో సంఘటన స్థలానికి చేరుకొని దర్యాప్తు చేపట్టారు పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు బాధితునికి అందజేసిన తప్పెట రమేష్



**చెన్నారావుపేట ఏప్రిల్ 9 (తరంగాలు)**
చెన్నారావుపేట మండలంలోని లింగాపురం గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకుడు రెడ్డబోయిన ఐలయ్య అనారోగ్యంతో హాస్పిటల్ లో చికిత్స పొందగా నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి సహకారంతో ముఖ్యమంత్రి సహాయనిధి నుండి 16000 రూపాయల చెక్కును లింగాపురం కాంగ్రెస్ పార్టీ నాయకుల లబ్ధిదారుడు . రెడ్డబోయిన ఐలయ్య కి అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మచ్చిక కుమారస్వామి,మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ లింగాపురం మాజీ సర్పంచ్ తప్పేట రమేష్, మాజీవైస్ఎంపీపీపురంరాంబాబు,మాజీ సర్పంచ్ మందాటి కుమారస్వామి,ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు పల్లాటి రమేష్,బీసీ సెల్ మాజీ మండల అధ్యక్షులు గొట్టే శివ, తలబోయినరాజు,పోతు శ్రీను, తలబోయిననర్సయ్య, పల్లాటిసుమయ్య, రామగిరిరాజు,రాజబోయిన రాజు తదితరులు పాల్గొన్నారు.

# బంగ్లాపల్లి ఫీడర్ లో విద్యుత్ కు అంతరాయం

**గణపురం ఏప్రిల్ 09 తరంగాలు:**
మండలంలోని బంగ్లాపల్లి శివారు 11కేవీ ఫీడర్ లో విద్యుత్ లైన్ మరమత్తులు చెట్ల కొమ్మలు తొలగించే కార్యక్రమంలో భాగంగా గురువారం ఉదయం 8:30 గంటల నుండి మధ్యానం 1:00 గంటల వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని ట్రాన్స్ కో ఏఈ వెంకటరమణ తెలిపారు. ఫిడర్ పరిది లోని విద్యుత్ వినియోగ దారులు సహకరించాలని ఈ సందర్భంగా ఏఈ వెంకటరమణ విజ్ఞప్తి చేశారు.

# అకాల వర్షానికి దెబ్బతిన్న ఇండ్లను,పంటలను పరిశీలించిన ఎమ్మెల్యే...





-అకాల వర్షం.. అపార నష్టం.. రైతన్నపై ప్రకృతీ పగబట్టినట్టుంది!
-పంట నష్టపోయిన రైతులను ఆదుకుంట...
ఎమ్మెల్యే డా.మురళీ నాయక్




**కేసముద్రం,ఏప్రిల్ 09, (తరంగాలు)**
కేసముద్రం మండలంలో రెండు రోజుల నుండి కురిసిన భారీ వర్షాలు వడగండ్ల వర్షం వలన రైతుల వరి మిర్చి పంటలు దెబ్బతిన్న విషయాన్ని తెలుసుకున్న మహబూబాబాద్ శాసన సభ్యులు డాక్టర్ భూక్యా మురళి నాయక్, మండలంలోని నారాయణపురం, పీక్లా తండా వనాలకుంట తండా, పెద్ద మోరి తండ, బిచ్చు నాయక్ తండ, రాజీవ్ నగర్ తండ, రంగాపురం, బెరువాడ, మంచ తండ , లలో నష్టపోయిన రైతుల పంట పొలాలను పరిశీలించి జిల్లా అధికారులను, మరియు మండల అగ్రికల్చర్ అధికారులను నష్టపోయిన ప్రతి రైతు పంట చేనులను చూసి రైతులకు న్యాయం జరిగే విధంగా పార్టీలతో సంబంధం లేకుండా ప్రతి రైతు నష్టం జరిగిన దానిని నమోదు చేసి మొత్తం నష్టం యొక్క అంచనాను తయారుచేసి నివేదిక ఇవ్వవలసిందిగా అధికారులను ఆదేశించడం జరిగింది. జరిగిన నష్టాన్ని ప్రభుత్వం యొక్క దృష్టికి తీసుకుపోయి రైతుల న్యాయం జరిగే విధంగా చేస్తానని ఎవరు అధైర్య పడవద్దు అని బాధిత కుటుంబాలకు భరోసా ఇవ్వడం జరిగింది. శాసనసభ్యుల తో పాటు మార్కెట్ కమిటీ చైర్మన్ గంట. సంజీవరెడ్డి, పిసిసి సభ్యులు దసురు నాయక్, డిసిసి ఉపాధ్యక్షులు అంబటి మహేందర్ రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు అల్లం నాగేశ్వరరావు, మాజీ సింగిల్ విండో చైర్మన్ బండారు వెంకన్న, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సురేష్ నాయక్, ట్రాన్స్పోర్ట్ అథారిటీ మెంబర్ రావుల మురళి, బండారు దయాకర్, కదిరే సురేందర్, మాజీ ఎంపిటిసి బాలు నాయక్, వ్యవసాయ అధికారులు, ఎంఏఓ వెంకన్న రైతులు పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు..

# కేంద్రం పెంచిన గ్యాస్ ధరలను వెంటనే వెనక్కి తీసుకోవాలి




**రఘునాథపల్లి : ఏప్రిల్ 9, (తరంగాలు న్యూస్)**
కేంద్రంలో అధికారంలో బిజెపి ప్రభుత్వం ఇష్ట రాజ్యాంగ గ్యాస్ ధరలను పెంచుతూ సామాన్యు డిపై భారం మోపి ఆర్థికంగా వారిని నష్టం చేకూర్చే విదంగా వ్యవహరించడం సరికాదని,కేంద్రం వెంటనే పెంచిన గ్యాస్ ధరను వెనక్కి తీసుకోవాలని సిపిఐ మండల కార్యదర్శి కావటి యాదగిరి డిమాండ్ చేసారు. బుధవారం మండలంలోని ఖిలా షాపురం గ్రామంలో సిపిఐ జరిగిన మహాసభకు సిపిఐ పార్టీ మండల కార్యదర్శి కాబట్టి యాదగిరి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ...... కేంద్రం ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాలను మరచి,అధికారం వచ్చాక సామాన్య ప్రజలపై భారం మోపుతూ వారిని ఆర్థిక ఇబ్బందులకు గురి చేయడం పట్ల అయన మండి పడ్డారు.కేంద్రం పెంచిన గ్యాస్, పెట్రోల్,డీజిల్ ధరలను తగ్గించకపోతే ప్రజల చేతిలో గుణపాఠం తప్పదని అయన అన్నారు. కేంద్రం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా సిపిఐ పార్టీ మరో పోరాటం చేయక తప్పదని అయన హెచ్చరించారు. అనంతరం ఖిలాషాపురం గ్రామ నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. సిపిఐ పార్టీ గ్రామ కార్యదర్శిగా కాగితాల రాములు, సహాయ కార్యదర్శిగా సిలిగల మల్లేష్, ను ఏకగ్రీవంగా ఎన్నుకోవ డం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ నాయకులు కంబాల వెంకన్న, ఉడుత మల్లేష్, శాగ మల్లయ్య, గట్టయ్య, శాగ అంజయ్య, కావటి కుమార్, బుచ్చయ్య యాదగిరి కొమ్ముర య్య,శీను,రాజు, రవి,నరేష్, సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

# కారు ఢీకొని మహిళ మృతి



**ఆలేరు ఆర్సీ, ఎప్రిల్09(తరంగాలు):**
యాదాద్రి భువనగిరి జిల్లా మోటాకొండూరు మండలం కొండాపురం గ్రామం వద్ద కారు ఢీకొని మహిళ మృతి. మృతురాలు కొండపురం గ్రామానికి చెందిన గుడ్డేటి నరసమ్మ(60)గా గుర్తింపు.పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.



# బిఆర్ఎస్ నాయకుల అక్రమ అరెస్టులను ఖండిస్తున్నాం

-మండల కోఆర్డినేటర్ మునిపట్ల విజయ్



**రఘునాథపల్లి: ఏప్రిల్, 9 (తరంగాలు న్యూస్)**
కాంగ్రెస్ ప్రభుత్వ నిరంకుశ పాలనలో జరిగే అన్యాయాలను, అక్రమాలను, రైతు వ్యతిరేక విధానాలను, ప్రజా వ్యతిరేక విధానాలను, ఇచ్చిన హామీలు నెరవేర్చడం లేదని నిలదీసిన బీఆర్ఎస్ నాయకులను అక్రమ అరెస్టు చేయడం సరియైంది కాదని, ఆక్రమ అరెస్టులు తీవ్రంగా ఖండిస్తున్నామని బీఆర్ఎస్ మండల కోఆర్డినేటర్ మునిపట్ల విజయ్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో వారు మాట్లాడుతూ ప్రజలకు మోసపూరిత వాగ్దానాలను నెరవేర్చకుంటే ప్రజలకు మేము ఉన్నాం అనే భరోసాను ఇస్తూ ప్రజా సమస్యలపై ప్రతి రోజు నియకవర్గంలో తిరుగుతూ రైతులను, ప్రజలను చైతన్యపరుస్తుంటే చేసింది గోరంత చెప్పేది కొండంత అన్నట్టు రూ.800 కోట్ల పేరుతో మరొ సారి నమ్ముకున్న ఘనపూర్ ప్రజలను మోసం చేస్తుంటే చూస్తూ ఊరుకోలేక ఘనపూర్ గడ్డ మీద పుట్టిన పులి బిడ్డలు ఒక పక్క మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య, మరో పక్క జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డిలు ఎప్పటికప్పుడు ముళ్లు కర్రపట్టుకుని పొడిస్తే గానీ సోయి వచ్చి నీళ్ళు వదలడం ప్రతి సమస్యకి బిఆర్ఎస్ నాయకులు ఎత్తి చూ పేవరకు చేయలేని ఈ ప్రభుత్వం విధివిధానాలు నశించాలి అని పోరాడుతుంటే బిఆర్ఎస్ కార్యకర్తలను అక్రమ అరెస్టులు చేయడం కాంగ్రెస్ ప్రభుత్వ నిరంకుశ పాలనకు ఇదే నిదర్శనం అన్నారు. సామాన్య కార్యకర్త దళిత రత్నా అవార్డు గ్రహీత అయిన తిప్పరపు విజయ్ ని అక్రమ అరెస్టు, జైలులో నిర్బంధించడం సబబు కాదని తాము వ్యతిరేఖిస్తున్నామని అన్నారు.

# బిఆర్ఎస్ పార్టీ పట్టణ సెక్రటరీ జనరల్ కుండే సంపత్ జన్మదిన వేడుకలు



**ఆలేరు ఆర్సీ, ఎప్రిల్ 09(తరంగాలు):**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ పట్టణ సెక్రటరీ జనరల్ కుండే సంపత్ జన్మదినం సందర్భంగా బుధవారం రోజు సన్మానం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో మంగ నర్సింహులు, పంతం కృష్ణ, జింకల రామకృష్ణ, కూళ్ళ సిద్దులు, కూళ్ళ వెంకటేష్, సంగి నాగరాజు, దొంతుల ఎల్లేష్, ఇక్కిరి శ్రీనివాస్, కుండే సిద్దులు, రాయపురం శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో నేటి నుంచి సజావుగా ప్రారంభమైన సమ్మేటీవ్ అసెస్మెంట్ పరీక్షలు డిఇఓ రమేష్ కుమార్



**నాగర్ కర్నూల్. ఏప్రిల్ 9 తరంగాలు ప్రతినిధి**
నేటి నుంచి నాగర్ కర్నూల్ జిల్లాలో 1వ తరగతి నుండి 9వ తరగతుల విద్యార్థులకు సమ్మేటివ్ అసెస్మెంట్-2 (ఎస్ఏ-2) పరీక్షలు సజావుగా ప్రారంభమయ్యాయని జిల్లా విద్యాశాఖ అధికారి ఏ రమేష్ కుమార్ తెలిపారు.బుధవారం వెల్దండ మండలం పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పెద్దాపూర్, తుంకి బండ తండా ప్రాథమిక పాఠశాలలను ఆకస్మికంగా తనిఖీ చేసి, పాఠశాలల్లో నిర్వహిస్తున్న సమ్మేటీవ్ అసెస్మెంట్ ఎస్ ఏ 2 పరీక్షలను డీఈవో పరిశీలించారు.వేసవిని దృష్టిలో ఉంచుకుని విద్యార్థులకు గాలి వెలుతురు పుష్కలంగా ఉండేలా గదుల్లోనే ఏర్పాటు చేయాలని డిఇఓ ప్రధానోపాధ్యాయులను ఆదేశించారు.విద్యార్థులకు ఏర్పాటు చేసిన వసతులను డిఈవో పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూఒకటి నుంచి తొమ్మిది తరగతి విద్యార్థులకు సమ్మెటివ్ 2 (ఎస్ఏ-2) పరీక్షలు నేటి నుంచి 17 వరకు పరీక్షలను సమర్థవంతంగా నిర్వర్తించాలని సూచించారు. పరీక్షల అనంతరం జవాబుపత్రాలను కూడా వెంటనే మూల్యాంకనం చేసి, ఏప్రిల్ 23న ఫలితాలు వెల్లడించాలని, అనంతరం తల్లిదండ్రుల సమావేశం ఏర్పాటు చేసి, ప్రోగ్రెస్ కార్డులు అందించాలని డిఇఓ రమేష్ కుమార్ ఉపాధ్యాయులకు సూచించారు.నాగర్ కర్నూల్ జిల్లా వ్యాప్తంగా 1100 వివిధ మాధ్యమాల పాఠశాలల్లో 1వ తరగతి నుండి 9వ తరగతి వరకు సుమారుగా 1 లక్షకు పైగా విద్యార్థులు నేటి నుంచి ప్రారంభమైన ఎస్ఏ 2 పరీక్షల్లో హాజరు అవుతున్నారని తెలిపారు.ఉదయం 9 గంటల నుండి 11:30 గంటల వరకు 1వ తరగతి నుండి 7వ తరగతి వరకు, ఉదయం 9 గంటల నుండి 11:45 8వ తరగతి వరకు, అదేవిధంగా ఉదయం 9 గంటల నుండి 12 00 గంటల వరకు 9వ తరగతి విద్యార్థులకు సంగ్రహణాత్మక మూల్యాంకన పరీక్షలను సమర్థవంతంగా నిర్వర్తించాలని నాగర్ కర్నూల్ జిల్లా విద్యాశాఖ అధికారి ఏ రమేష్ కుమార్ సూచించారు. డిఇఓ వెంట జిల్లా టెస్ట్ బుక్ మేనేజర్ నరసింహులు,వెల్దండ మండల విద్యాధికారి చంద్రుడు నాయక్ ఉన్నారు .

# బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం

**-బిఆర్ఎస్ మాజీ మండల అధ్యక్షులు జాటోత్ హరీష్ నాయక్**



**కేసముద్రం,ఏప్రిల్ 09,(తరంగాలు)**
కేసముద్రం స్టేషన్ మున్సిపాలిటీ పరిధిలో రెండు రోజుల క్రితం గాలి వాన బీభత్సంలో లక్ష్మీ నగర్ కాలనీకి చెందిన పాక కొమురమ్మ భర్త వెంకన్న లేట్ గారి గృహం పైన ఉన్నటువంటి రేకులు పూర్తిగా లేచిపోవడం జరిగింది. ఈ విషయాన్ని తెలుసుకున్న బిఆర్ఎస్ మాజీ మండల అధ్యక్షుడు. జాటోత్ హరీష్ నాయక్,వారి ఇంటికి విచ్చేసి వారి కుటుంబానికి, ఆర్థిక సహాయం చేసి, మీరు అధైర్య పడకండి మీకు నేనున్న,మీకు ఏ ఆపద వచ్చిన కూడా ముందుంటా అని వారి కుటుంబానికి భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక మాజీ వార్డు సభ్యుడు నర్సింగం వెంకటేశ్వర్లు, మాజీ ఐదవ వార్డు సభ్యుడు తరాల వెంకన్న, మాజీ కల్వల మోడల్ స్కూల్ చైర్మన్ గొట్టం లక్ష్మీనారాయణ, గొట్టం సుభాష్, నూకల చంద్రు, బోడ .వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి భూమి పూజ చేసిన ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి



**చెన్నారావుపేట ఏప్రిల్ 9 (తరంగాలు)**
వరంగల్ జిల్లా నర్సంపేట నియోజకవర్గం చెన్నారావుపేట మండలంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలకు శ్రీకారం చుట్టడం తో అమీనాబాద్ గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది బిఆర్ఎస్. పదేళ్ల దుర్మార్గపాలనలోగ్రామంలో. ఒక్క డబుల్ బెడ్ రూమ్ ఇల్లు కూడా నిర్మించలేదని గత ప్రభుత్వంపై మండిపడ్డ గ్రామ ప్రజలు.ఇచ్చిన మాట మేరకు ఇండ్లు ఇస్తున్న ఇందిరమ్మ ప్రజా ప్రభుత్వానికి,ముఖ్యమంత్రి కి,స్థానిక ఎమ్మెల్యే కి జీవితాంతం రుణపడి ఉంటామని తెలియజేసిన ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు.ఎమ్మెల్యే మాట్లాడుతూ..కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన సంవత్సర కాలంలోనే రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేశామని, మహిళలకు ఉచిత బస్ ప్రయాణ సౌకర్యం,200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్,500రూపాయలకే గ్యాస్ సిలిండర్,భూమి ఉన్న రైతులకు రైతు భరోసా,భూమి లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ద్వారా సంవత్సరానికి 12000/- రూపాయలు అందిస్తున్నామని అన్నారు. గత పదేండ్ల బి.ఆర్.ఎస్.పాలనలో ఏ ఒక్క గ్రామంలో ఒక్క డబుల్ బెడ్ రూమ్ ఇల్లు, రేషన్ కార్డు కూడా ఇవ్వలేదని అన్నారు.కానీ కాంగ్రెస్ ప్రభుత్వం గత ప్రభుత్వం చేసిన అప్పులకు మిత్తిలు కట్టుకుంటూ ఇచ్చిన హామీలు నెరవేరుస్తున్నామన్నారు.అలాగే ఇందిరమ్మ ఇండ్లు కూడా అర్హులైన ప్రతి ఒక్కరికీ విడతల వారీగా ఇస్తామని తెలియజేశారు.గత ప్రభుత్వం డబుల్ బెడ్రూం ఇండ్లు ఇస్తామనిమాయమాటలు చెప్పి రెండుసార్లు ప్రజలను మోసం చేసిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట మేరకు పేదప్రజలకు ఇండ్లు మంజూరు చేయడమే కాక నేడుఇండ్ల నిర్మాణాలకుభూమిపూజచేయడంజరిగిందనిపేర్కొన్నార ు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ లు పాలాయి శ్రీనివాస్, రావుల హరీష్ రెడ్డి, సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి, పెండెం రమానంద్, బొంపల్లి దేవేందర్ రావు, మండల పార్టీ అధ్యక్షులు భూక్య గోపాల్ నాయక్, మాజీ ఎంపీపీ కేతడి వీరారెడ్డి, మొగిలి వెంకట్ రెడ్డి సిద్దన రమేష్, తప్పెట రమేష్, మంచాల సదయ్య నన్నే బోయిన రమేష్ యాదవ్, కిసాన్ సెల్ మండల అధ్యక్షులు సంపత్ రెడ్డి, రూపిక శ్రవణ్ యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు బండి హరీష్ , ఉమా శంకర్,చిరంజీవి గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# 41.50 లక్షల గంజాయి కాల్చివేత



**ఖమ్మం జిల్లా బ్యూరో/ఏప్రిల్ 9(తరంగాలు) ఖమ్మం**
ఖమ్మం జి ల్లాలోని ఐదు ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ల పరిధిలో పట్టుబ డిన 83 కిలోల గంజాయిని బుధవారం కాల్చివేశారు.ఖమ్మం, ఖమ్మం2,సత్తుపల్లి,మధిర, నేలకొండపల్లి ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ల పరిధిలో 32 కేసుల్లో పట్టుబ డిన 83 కిలోల గంజాయిని కాల్చివేయాలని డిస్పోజల్ అధికారి,ఖమ్మం డిప్యూటి కమిషనర్ జనార్ధన్‌రెడ్డి ఇచ్చిన అదేశాల ఇచ్చారు.ఈ మేరకు ఆయా స్టేషన్ల ఎస్‌హెచ్‌లు ఖమ్మం జి ల్లాలోని తల్లేడ మండలం గోపాల్‌పేట్‌లో ప్రభుత్వ ఆమోదం పొందిన ఏ డబ్ల్యు ఎం ప్రైవేట్ లిటెడ్ కంపెనీలు గంజాయిని కాల్చి వేశారు.కాల్చివేసిన గంజాయి విలువ సుమారుగా రూ.41.50 లక్షలు ఉంటుందని అధికారులు అంచనాలు వేశారు.

# జెడ్పి లో వీర నారీమణుల సదస్సు

**-జిల్లా కలెక్టర్ ను ఆహ్వానించిన వీరనారీమణులు**



**ఖమ్మం జిల్లా బ్యూరో/ఏప్రిల్ 9(తరంగాలు) ఖమ్మం**
మహిళలు,విద్య,చట్టాలు,పరిష్కార మార్గాలు అనే అంశాలపై వీరనారీమణుల ఆశయ సాధన సమితి ఆధ్వర్యంలో స్థానిక జిల్లా పరిషత్ కాన్ఫరెన్స్ హాలు లో తలపెట్టిన సదస్సుకు హాజరు కావాలని కోరుతూ ఖమ్మం జిల్లా కలెక్టర్ ముజమిల్ ఖాన్ ను బుధవారం సమితి జిల్లా అధ్యక్షురాలు భూక్య ఉపేంద్రబాయి,సమితి నాయకులు జ్యోతి,స్పందన,విజయలక్ష్మి,త్రివేణి,పీ.లక్ష్మి,కవిత,లలిత,ఝాన్సీ,ప్రమీల లు ఆహ్వానం పలికారు.జిల్లా కలెక్టర్ తో పాటు స్థానిక సంస్థల జాయింట్ కలెక్టర్ శ్రీజ ,డి ఆర్ డి ఏ పిడి. సన్యాసయ్య ,ట్రైబల్ వెల్ఫేర్ శాఖ డిడి. విజయలక్ష్మి ,డిఎం అండ్ హెచ్ ఓ కళావతి బాయి లను కూడా కలుసుకుని,సదసు కు రావాలని ఆహ్వానం పలికారు.ఈనెల పదవ తేదీ నుండి మహనీయుల జయంతి మాస ఉత్సవాలను పురస్కరించుకొనీ ఈ సదస్సు నిర్వహిస్తున్నమని పదవ తేదీన,గురువారం ఉదయం 10 గంటల నుంచి ఈ సదస్సు ప్రారంభమవుతుందని ప్రకటించారు.సదస్సు కు ముఖ్య అతిథిగా ప్రొఫెసర్,దక్షిణాది జేఏసీ చైర్మన్,మాజీ డీన్ ఫ్యాకల్టీ ఆఫ్ లా ఉస్మానియా గాలి వినోద్ కుమార్ హాజరవుతున్నారని తెలిపారు.మ హిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని సదస్సును విజయవంతం చేయాలని సమితి నాయకులు ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.

# పోలీస్ శాఖకు విశేష సేవలందించిన పోలీసు జాగిలం యామి మృతి

**-అధికారిక లాంఛనాలతో అంతిమ వీడ్కోలు**
**-నివాళులర్పించిన ఏఆర్ ఏసీపీ సుశీల్ సంగ్**



**ఖమ్మం జిల్లా బ్యూరో/ఏప్రిల్ 9(తరంగాలు) ఖమ్మం:**
పోలీస్ శాఖలో 9 ఏళ్లుగా పోలీస్ శాఖకు విశేష సేవలందించిన పోలీసు జాగిలం యామి (ఫిమేల్ డాగ్) అనారోగ్యంతో మృతి చెందడంతో పోలీస్ కమిషనర్ సునీల్ దత్ సూచనల మేరకు పోలీస్ అధికారులు అధికారిక లాంఛనాలతో అంతిమ వీడ్కోలు పలికారు.ఖమ్మం పోలీస్ హెడ్ క్వార్టర్స్‌లో లబ్రాడార్ రిట్రీవర్ సంతతికి చెందిన తొమ్మిది ఏళ్ల యామి (జాగిలం) బుధవారం ఉదయం చనిపోగా...పోలీస్ అధికారు లు,జాగిలం హ్యాండ్లర్ సురేష్ తో కలిసి ఏఆర్ ఏసీపీ సుశీల్ సింగ్,ఏసిపి నర్సయ్య జాగిలంపై పుష్పగుచ్చాలు వేసి నివాళులర్పించారు.వీఐపీలు,వీవీఐపీలు సందర్శించినప్పుడు స్నిపర్,బాంబులు,మందుపాత్రలు గుర్తించడంలో జాగిలం యామి చాకచక్యంగా వ్యవహరించదని గుర్తుచేశారు. 2016లో యామి తన హ్యాండ్లర్ సురేష్ తో పాటు ఎనిమిది నెలల పాటు ప్రత్యేకంగా ఐఐటీఏ మెయినాబాద్‌లో ట్రెయినింగ్ సెంటర్ లో శిక్షణ తీసుకొని జిల్లాకు వచ్చిందని,అప్పటి నుంచి సేవలందించిందని కొనియాడారు.కార్యక్రమంలో రిజర్వ్ ఇన్స్‌పెక్టర్లు కామరాజు,శ్రీశైలం,సురేష్,అప్పలనాయుడు,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# రాజీవ్ యువ వికాసం తెల్ల రేషన్ కార్డు కలిగి ఉన్న ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలి



**పరకాల ఏప్రిల్ 9 తరంగాలు**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న నిర్ణయం ప్రతి పేదవాడిని గుర్తించి యువతి,యువకులు నిరుద్యోగ వ్యవస్థలో ఉన్నందున వారిని స్వయం ప్రతిపత్తితో ముందుకు ఎదిగి జీవనోపాధి కల్పించే రీతిలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క తీసుకున్న నిర్ణయం పేద ప్రజలకు నిరుపయోగంగా ఉన్న యువతి, యువకులను గుర్తించి వారికి సహాయ సహకారాలు అందించడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని మంత్రివర్గ సమావేశంలో తీర్మానం చేసి వారికి నిరుద్యోగ రాజీవ్ యువ వికాసం ద్వారా అందించాలని ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి, మరియు పరకాల శాసనసభ్యుడు రేవూరి ప్రకాశ్ ప్రోద్బలంతో నియోజకవర్గంలో ప్రతి ఒక్కరనీ యువతి, యువకులను గుర్తించి వారికి అందించేలా కృషి చేస్తారని స్వయం ప్రతిపత్తితో ముందుకు సాగే రీతిలో ఈనెల 14 వరకు ప్రతి ఒక్క నిరుద్యోగ యువతీ యువకులు దరఖాస్తు చేసుకుని మండల పట్టణంలోని మున్సిపాలిటీలలో దరఖాస్తులను అందించి సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి అభివృద్ధి పథంలో ముందుకు సాగేందుకు నడిపిస్తున్నారని పేర్కొంటున్నాం.

# ఇవిఎం గోడౌన్ వద్ద పటిష్ట నిఘా ఉండాలి

-జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
-నెలవారీ ఇవిఎం గోడౌన్ తనిఖీ చేపట్టిన జిల్లా కలెక్టర్



**ఖమ్మం జిల్లా బ్యూరో/ఏప్రిల్ 09(తరంగాలు) ఖమ్మం**
ఇవిఎం గోడౌన్ వద్ద పటిష్ట నిఘాతో భద్రతా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు.బుధవారం కలెక్టర్,అదనపు కలెక్టర్ పి.శ్రీనివాస రెడ్డి తో కలిసి,కలెక్టరేట్ ఆవరణలోని ఇవిఎం గోడౌన్ నెలవారీ తనిఖీ చేశారు.ఇవిఎం గోడౌన్ సీళ్లను కలెక్టర్ పరిశీలించారు.అగ్నిమాపక పరికరాలు,సిసి కెమెరాలను పరిశీలించి, పనిచేస్తున్నవి,లేనిది అడిగి తెలుసుకున్నారు.భద్రతా సిబ్బంది షిఫ్టు ల వారి విధుల గురించి అడిగి తెలుసుకున్నారు.భద్రతా లోపాలు లేకుండా చూడాలన్నారు.కలెక్టర్ తనిఖీ సందర్భంగా కలెక్టరేట్ ఎన్నికల సూపరింటెండెంట్ సిహెచ్.స్వామి,ఎన్నికల డిటి అన్సారీ,అధికారులు తదితరులు ఉన్నారు.

# వేసవి కాలంలో పిల్లల ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు తీసుకోవాలి.

-ఐ. సి. డి. ఎస్. సూపర్వైజర్ రా ఙంధా.
-వేసవికాలంలో గర్భి నీళ్ళణీలు, పిల్లల ఆరోగ్యం పట్ల తగు జాగ్రత్తలు పాటించాలని ఐసిడిఎస్ సూపర్వైజర్ రాధా అన్నారు.



**చెన్నారావుపేట ఏప్రిల్ 9 (తరంగాలు)**
వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలం ఉప్పరపల్లి గ్రామంలో పోషకల పక్వాడ్ కార్యక్రమాన్ని నిర్వహించారు, ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఐసిడిఎస్ సూపర్వైజర్ రాద మాట్లాడుతూ పిల్లలకు సరైన పోషకాలు ఉన్న ఆహారం అందించడం వల్ల ఆరోగ్యంగా ఉంటారని అన్నారు, శిశు పుట్టినప్పటినుంచి వెయ్యి రోజుల వరకు మానిటర్ చేయాలని అంగన్వాడి టీచర్లకు సూచించారు, పోషకాహార మేళలో కార్యక్రమాలలో భాగంగా వివిధ రకాల చిరుధాన్యాల వంటకాలను ప్రదర్శనను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రైమరీ స్కూల్ హెచ్ఎం రమేష్, ఏఎన్ఎం రమ, అంగన్వాడి టీచర్లుపి.విజయలక్ష్మి, బి.రజిత, ఎం. సరోజన, ఆయాలు నీలమ్మ, శారద, కట్టమ్మా, ఆశాలు ఎన్.లత,ఎం.లత,మరియు తల్లులు, గర్భిణీ స్త్రీలు, బాలింతలు పిల్లలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# బహుజన రాజ్యాధికార సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి

-బహుజన్ సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షులు పొన్నం బిక్షపతి గౌడ్



**గణపురం ఏప్రిల్ 09 తరంగాలు:**
బహుజన రాజ్యాధికార సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని బహుజన్ సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షులు పొన్నం బిక్షపతి గౌడ్ అన్నారు. బుధవారం గణపురం కేంద్రంలో బహుజన్ సమాజ్ పార్టీలో చేరికల కార్యక్రమానికి పొన్నం బిక్షపతి గౌడ్ అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగా జిల్లా ఇన్చార్జి వేల్పుగొండ మహేందర్ హాజరయ్యారు. చేరికలను ఉద్దేశించి పొన్నం బిక్షపతి గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో 90 శాతం ఉన్న బీసీ ఎస్సీ ఎస్టీ మైనారిటీలు ఏకం కావాలని బహుజన రాజ్యాధికారానికి అడుగులు వేయాలని అగ్రవర్ణాల పార్టీలు చేస్తున్న రాజకీయ కుట్రలను తిప్పి కొట్టాలని సమాజంలో గౌరవం సమానత్వం పొందాలంటే రాజ్యాధికారమే మార్గమని అన్నారు అదే విధంగా భూపాలపల్లి నియోజకవర్గ ఇన్చార్జిగా మురారి సదానందం భూపాలపల్లి నియోజకవర్గ కోశాధికారిగా జీడి సునీల్ గణపురం మండల అధ్యక్షునిగా ఈర్ల చిన్న మండల ప్రధాన కార్యదర్శిగా జీడి రాజేందర్ లను ఎన్నుకున్నట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు మేకల ఓంకార్ తదితరులు పాల్గొన్నారు.

# తడిసిన మిర్చి,మొక్కజొన్న పంటలను ప్రభుత్వమే కొనుగోలు చేయాలి.

-రాష్ట్ర ప్రభుత్వం దెబ్బతిన్న పంటల రైతులను ఆదుకొని నష్టపరిహారం చెల్లించాలి
-సిపిఎం పార్టీ చెన్నారావుపేట మండల నాయకులు జన్ను రమేష్



**చెన్నారావుపేట ఏప్రిల్ 9 (తరంగాలు)**
బుధవారం చెన్నారావుపేట మండల కేంద్రంలో మొక్కజొన్న పంటలను సందర్శించడంజరిగింది అనంతరం సిపిఎంపార్టీచెన్నారావుపేట మండల నాయకులు జన్ను రమేష్ మాట్లాడుతూ రాత్రి కురిసిన వడగళ్ల వర్షంతో మొక్కజొన్న, మిర్చి ,వరి, పంటలు పూర్తిగా దెబ్బ తిన్నాయని రైతులను రాష్ట్ర ప్రభుత్వం ఆదుకొని వారికి తగిన నష్టపరిహారం చెల్లించాలని అన్నారు తడిచిన మొక్కజొన్నలను ప్రభుత్వమే కొనుగోలుచేయాలని డిమాండ్చే శారు ఆరుగాలం కష్టించి పెట్టుబడులు పెట్టిపండించిన. పంట చేతి కచేలోపే వడగండ్ల వర్షంతో మొక్కజొన్న పంట తడిసి ముద్దయిందని అన్నారు మొక్కజొన్న పంటలకి 3000 ప్రకటించాలన మిర్చిరైతులకు 30 వేల రూపాయల మద్దతు ధరప్రకటించాలనిఅన్నారు వీటిని ప్రభుత్వమే కొనుగోలు చేయాలని వారికిపరదాలు ,కోల్డ్స్టోరేజీలు పంటలను ఆరబెట్టుకోవడానికి. సరైన కల్లాలు లేక రైతులు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని. అన్నారు , దెబ్బతిన్న పంటలపై మండల అధికారులు పర్యవేక్షణ కొనసాగించాలని అన్నారు ఈ కార్యక్రమంలో సాంబయ్య, రాజు , స్వరూప, లక్ష్మి, కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు

# ప్రధాని మోడీ నేతృత్వంలోనే దేశాభివృద్ధి

-కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి
-పథకాల ఉపయోగాన్ని ప్రజలకు వివరించాలి
-బీజేపీ క్రమశిక్షణ కమిటీ వైస్ చైర్మన్ నాగపూరి రాజమౌళి గౌడ్

**గణపురం ఏప్రిల్ 09 తరంగాలు:**
ప్రధాని మోడీ నేతృత్వంలోనే దేశాభివృద్ధి జరిగిందని కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని పథకాల ఉపయోగాన్ని ప్రజలకు వివరించాలని బీజేపీ క్రమశిక్షణ కమిటీ వైస్ చైర్మన్ నాగపూరి రాజమౌళి గౌడ్ అన్నారు. బుధవారం బీజేపీ మండలఅధ్యక్షుడు ఊర నవీన్ రావు ఆధ్వర్యంలో నిర్వహించిన బీజేపీ క్రియాశీల కార్యకర్తల సదస్సుకు ముఖ్య అతిధిగా బీజేపీ క్రమశిక్షణ కమిటీ వైస్ చైర్మన్ నాగపూరి రాజమౌళి గౌడ్ హాజరై మాట్లాడుతూ. "గత 11 సంవత్సరాల్లో ప్రధాని నరేంద్ర మోడీ నేతృత్వంలో భారత దేశ ఆర్థిక వ్యవస్థ ప్రపంచంలో 5వ స్థానం దక్కించుకుందని కేంద్ర ప్రభుత్వం పలు సంక్షేమ పథకాలతో ప్రజల శ్రేయస్సుకు కృషి చేస్తోందని అన్నారు. ఈ నెల 10, 11, 12 తేదీల్లో "గాన్ ,బస్తీ చలో" అభియాన్ నిర్వహించాలని సూచించారు. అధ్యక్షుడు నవీన్ రావు మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ చేపట్టిన "జై బీమ్ – జై బాపు జై రాజ్యాంగం" కార్యక్రమం ఓ దొంగ నాటకం లాంటిదని ఆయన విమర్శించారు. "కాంగ్రెస్ పార్టీ డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని అనేక మార్లు సవరిస్తూ. ఆయనను ప్రత్యక్ష ఎన్నికల్లో ఓడించడమే కాకుండా న్యాయశాఖ మంత్రిత్వానికి రాజీనామా చేయించేలా చేసిందని1975లో ఇందిరాగాంధీ స్వార్థానికి ఎమర్జెన్సీ విధించి రాజ్యాంగాన్ని అవమానించిందని ఈ సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు దుప్పటి భద్రయ్య, జిల్లా కౌన్సిల్ సభ్యుడు మిట్ట కుమార్, సీనియర్ నాయకులు మాధవరావు, సమ్మిరెడ్డి, పున్నం చెందర్, మంద మహేష్, ఆకుల శ్రీను, రాజ నర్సు సమ్మయ్య, నరేష్, కృష్ణ రెడ్డి, రాజశేఖర్, అశోక్, రమేష్, సంపత్, వేముల రమేష్, దేవేందర్, నరేందర్ సాయి, భిక్షపతి, మహిళా నాయకులు భారతమ్మ, అరుణ తదితరులు పాల్గొన్నారు.

# లోడి వెంకటమ్మ దశదినకర్మకు హాజరైన తాజామాజీ సర్పంచ్ నాయిని నర్సింహా రెడ్డి



**ఆలేరు ఆర్సీ, ఏప్రిల్ 09(తరంగాలు):**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం పల్లెర్ల గ్రామానికి చెందిన లోడి మచ్చగిరి మాతృమూర్తి లోడి వెంకటమ్మ దశదినకర్మలో పాల్గొని మృతురాలి చిత్రపటానికి నివాళులర్పించిన తాజామాజీ సర్పంచ్ నాయిని నర్సింహా రెడ్డి.అనంతరం వాళ్ళ బాగోగులు తెలుసుకొని కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పి వారి కుటుంబ సభ్యులకు అండగా ఉంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ సభ్యులు మేడి లక్ష్మి రామలక్ష్మయ్య,అంబోజు నాగయ్య,కంబాలపల్లి సురేందర్,మంగ శ్రీనివాస్, పెసరికాయల నర్సిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# టైగర్ నరేంద్ర వర్ధంతి



**ఆలేరు ఆర్సీ, ఏప్రిల్ 09(తరంగాలు):**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రానికి చెందిన బిజెపి రాష్ట్ర నాయకులు తుమ్మల మురళీదర్ రెడ్డి మాట్లాడుతూ హిందుత్వమే ఊపిరిగా, కాషాయమే ప్రాణంగా,పాతబస్తీ అరాచక శక్తుల పాలిట సింహస్వప్నమైన మన తెలంగాణ ముద్దుబిడ్డ స్వర్గీయ "టైగర్ నరేంద్ర" ఎమర్జెన్సీ సమయంలో జైలు జీవితం గడిపిన వారి త్యాగ నిరతి గొప్పది అని అన్నారు. టైగర్ నరేంద్ర వర్ధంతి సందర్భంగా వారికి ఘనమైన నివాలులు అర్పిస్తున్నట్లు తెలిపారు.

# ఫీడర్ ఛానల్ లో పూడికతీత పనులు ప్రారంభించిన, కూస సుదర్శన్ పటేల్



**చెన్నారావుపేట ఏప్రిల్ 9 (తరంగాలు)**
చెన్నారావుపేట మండలం ఖాదర్ పేట గ్రామంలో ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదేశాల మేరకు జాతీయ ఉపాధి హామీ పథకం లో బుధవారం కాంగ్రెస్ నాయకుడు కూస సుదర్శన్, టెంకాయ కొట్టి పనులు ప్రారంభించారు.టెక్నికల్ అసిస్టెంట్ ప్రసాద్ పంచాయతీ కార్యదర్శి నాసం వీరన్న పర్యవేక్షణలో ఉపాధి హామీ కింద కూలీలకు పనులు ప్రారంభించి మాట్లాడుతూ తమ ప్రభుత్వం కూలీలకు పనులు కల్పించాలని ఉద్దేశంతో రైతుల పంట పొలాల వెంబడి కందకాల పూడిక తీసి మరమ్మతులు చేసి కూలీలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. అదేవిధంగా రానున్న వేసవిలో మంచినీటి సౌకర్యం అందిస్తామని హామీ ఇచ్చారు. గ్రామంలో ఉపాధి హామీ పనుల కింద పనులు చేసేవారు ముందు గ్రామపంచాయతీ నందు పేరు నమోదు చెసుకొని డిమాండ్ తీసుకొని పనులకు హాజరు కాగలరని పంచాయితీ కార్యదర్శి తెలియజేశారు...ఈ కార్యక్రమంలో సీనియర్ మేట్ కేశపాక విజేందర్, నాగేల్లి సాంబయ్య, ఎలుగాల ఐలయ్య, కేశపాక మల్లయ్య తదితర మహిళ కూలీలు పాల్గొన్నారు.

# డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి ఉత్సవాలు

-కరపత్రం ఆవిష్కరించిన బహుజన వాది...డాక్టర్ వివేక్.



**మహబూబాబాద్ జిల్లా బ్యూరో ఏప్రిల్ 09 తరంగాలు:**
బుధవారం హైదరాబాద్ లో తెలంగాణ డెమోక్రటిక్ స్టూడెంట్ ఫోరం రాష్ట్ర అధ్యక్షులు విజయ్ నాయక్ ఆధ్వర్యంలో కరపత్ర ఆవిష్కరణ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా బహుజన మేధావి డాక్టర్ వివేక్ పాల్గొన్నారు. ఉస్మానియా యూనివర్సిటీలో జరిగే డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి ఉత్సవాల్లో పాల్గొని విజయవంతం చేయాలని డాక్టర్ వివేక్ అన్నారు. ఈ కార్యక్రమంలో టీడీఎస్ఎఫ్ సెక్రటరీ రమేష్ నాయుడు, లీగల్ ఫోరం కరణ్, కోట ప్రభాకర్, కుమ్మరి అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

తరంగాలు Tharangalu Daily News Paper RNI . TELTEL / 2022 / 83463

# బడి బాట కార్యక్రమం





**ఆలేరు ఆర్సీ, ఏప్రిల్ 09(తరంగాలు):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు (ఎం)మండలం కొరటికల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు సమీప గ్రామం అయిన పోతిరెడ్డిపల్లిలో బడిబాట కార్యక్రమం చేపట్టారు. గ్రామంలోని విద్యార్థుల ఇండ్లకు వెళ్లి ప్రభుత్వం అందించే అన్ని రకాల సౌకర్యాలను వినియోగించుకోవాలని ప్రభుత్వ బడికి పంపాలని తల్లితండ్రులను కోరారు. ఉపాధి హామీ పనులు జరిగే ప్రాంతానికి వెళ్లి తమ పిల్లలను ప్రభుత్వ బడికి పంపాలని కోరారు. పాఠశాలలో ఉన్న కంప్యూటర్ ల్యాబ్, సైన్స్ ల్యాబ్, డిజిటల్ తరగతులను తల్లి తండ్రులకు వివరించి తమ పిల్లలను ప్రభుత్వ బడికి పంపాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలలో ఒత్తిడి లేని విద్య అందిస్తామని, వెనుక బడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ పెట్టుతామని తెల్పారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు డి వెంకన్న ,ఉపాధ్యాయులు రవి, వరప్రసాద్ ,శ్రీనివాస చారి , అనురాధ ,వెంకటేశం,అప్పర్ ప్రైమరీస్కూల్ పోతిరెడ్డిపల్లి ప్రధానోపాధ్యాయులు రామకృష్ణ,తదితరులు పాల్గొన్నారు.

# మిర్చి మొక్కజొన్న రైతులకు గిట్టుబాటు ధర ఇవ్వాలి

**కేసముద్రం, ఏప్రిల్ 09, (తరంగాలు)** ఆరుగాలం కష్టపడ్డ రైతులకు పెట్టుబడి ఖర్చులు కూడా మిగలకుండా అప్పల పాలవుతున్న రైతాంగాన్ని ఆదుకోవటానికి రైతు పంటకు గిట్టుబాటు ధర ఇవ్వాలని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి పాయం చిన్న చంద్రన్న ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.కేసముద్రం వ్యవసాయ మార్కెట్లో నేడు మిర్చి, మొక్కజొన్న రైతులతో మాట్లాడటం జరిగింది.ఈ సందర్భంగా చంద్రన్న మాట్లాడుతూ మిర్చి రైతులకు పెట్టుబడి రాకపోగా అప్పుల మీద పడుతున్నాయని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం మిర్చి మొక్కజొన్న రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర వచ్చేలా చర్యలు చేపట్టాలని అన్నారు.మిర్చి పంట క్వింటాలకు 25,000 మద్దతు ధర లభిస్తేనే రైతులకు మేలు జరుగుతుందని అన్నారు.గత సంవత్సరం 22,000 ఉన్న మిర్చి ద్వారా ఈసారి 11,000 కు పడిపోవటం రైతాంగానికి కన్నీరే మిగులుతుందని అన్నారు.పెట్టుబడి ఖర్చులు భారీగా పెరిగి మద్దతు ధర తగ్గటం సరికాదని అన్నారు.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతు పండించిన పంటలకు గిట్టుబాటు ధర చట్టాలు చేయని కారణంగా రైతాంగం పెద్ద ఎత్తున నష్టపోతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.రైతు పంట రుణమాఫీ, రైతు భరోసా అందక అవస్థలు పడుతున్న రైతాంగానికి పంటల రేటు తగ్గటం మూలుగే నక్కపై తాటిపండు పడ్డ చందంగా మారిందని అన్నారు.ప్రభుత్వాలు ఇప్పటికైనా జోక్యం చేసుకొని తగు న్యాయం చేయకపోతే దేశ రాజధాని ఢిల్లీ మహానగరంలో 12 నెలలుగా రైతాంగం చేసిన సమరశీల పోరాటం తరహాలో మరో ఉద్యమానికి సిద్ధపడాలని రైతాంగాన్ని కోరారు.ఈ కార్యక్రమంలో సిపిఐ( ఎంఎల్ )మాస్ లైన్ మహబూబాబాద్ జిల్లా సహాయ కార్యదర్శి కొత్తపల్లి రవి, కేసముద్రం సంయుక్త మండలాల కార్యదర్శి పైండ్ల యాకయ్య,డివిజన్ నాయకులు ఆవుల కట్టయ్య కందాల రంగయ్య ఈరెల్లి మల్లేష్ తో పాటు మిర్చి మొక్కజొన్న రైతులు పాల్గొన్నారు.



# నగరంపల్లి లో గ్రామసభ

-గురువారం రోజున నిర్వహణ
-తహసిల్దార్ మధురకవి సత్యనారాయణ స్వామి
-హాజరుకానున్న ఆర్డీవో సింగరేణి జీఎం



**గణపురం , ఏప్రిల్ 09 తరంగాలు** మండలంలోని నగరంపల్లి గ్రామంలో సింగరేణి భూ సేకరణకు సంబంధించిన అంశంపై నగరంపల్లి లో సింగరేణి రెవిన్యూ, ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించనున్నట్లు తహసిల్దార్ మధురకవి సత్యనారాయణ స్వామి ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 11 గంటలకు సింగరేణి సంస్థ భూసేకరణ కొసం ప్రాథమిక ప్రకటన ప్రచురించిన 38.05 గుంటలు, 26.22 గంటల విస్తీర్ణం గల భూములపై గ్రామ పంచాయతీ కార్యాలయం, నగరంపల్లి లో గ్రామసభ నిర్వహించడం జరుగుతుందని గతంలో ప్రచురించిన ప్రాథమిక ప్రకటనలు 38.05, 26.22 ఏకరరాల ప్రాథమిక ప్రకటన భూసేకరణ జాబితాలను గ్రామస్థులకు హాజరైన రైతులకు చదివి వినిపించడం జరుగుతుందని. గ్రామసభలో అభ్యంతరం ఉన్నట్లయితే వ్రాత పూర్వకంగా తెలుపొలని తాసిల్దార్ సూచించారు గ్రామ సభకు రెవిన్యూ డివిజనల్ అధికారి, భూపాలపల్లి సింగరేణి సంస్థ జనరల్ మేనేజర్, హాజరుకానున్నట్లు సత్యనారాయణ స్వామి తెలిపారు.

# వయోవృద్ధుల సంక్షేమ సంఘం ఆశ్రమం నూతన భవనం ప్రారంభం

– హాజరైన ఆలేరు మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్



**ఆలేరు ఆర్సీ, ఏప్రిల్ 09(తరంగాలు):** యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ మండల కేంద్రంలో తెలంగాణ వయోవృద్ధుల సంక్షేమ సంఘం ఆశ్రమం నూతన భవనం ప్రారంభోత్సవ కార్యక్రమానికి హాజరైన ఆలేరు మాజీ ఎమ్మెల్యే బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బూడిద బిక్షమయ్య గౌడ్, తాజామాజీ జడ్పీ చైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# మోటాకొండూర్ లో బిల్డింగ్ కన్ స్ట్రక్షన్స్ వర్కర్స్ యూనియన్ మూడవ మహాసభను విజయవంతం చేయాలి



**ఆలేరు ఆర్సీ, ఏప్రిల్ 09(తరంగాలు):** యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూర్ మండల కేంద్రంలో తెలంగాణ బిల్డింగ్ కన్ స్ట్రక్షన్స్ వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి అనుబంధ సంఘంగా యాదాద్రి భువనగిరి జిల్లా మూడవ మహాసభను జయప్రదం చేయాలని బుధవారం రోజు అంబేద్కర్ చౌరస్తాలో రెడ్డి గట్టు శేషయ్య నగర్ లో వాల్పోస్టర్లు గోడపత్రాలు విడుదల చేశారు. ఈ గోడపత్రికలు విడుదల చేసిన అనంతరం భవన నిర్మాణం కార్మిక సంఘం మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కొల్లూరి మల్లేశం మరియు బీరకాయల మల్లేశం మాట్లాడుతూ రాష్ట్రంలో నిర్మాణరంగం చాలా కీలకమైందని నిర్మాణ రంగంలో పనిచేస్తున్న కార్మికులకు సమగ్ర సంక్షేమ చట్టం తీసుకురావాలని ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఎన్నో పోరాటాలు నిర్వహించి 1996 సంవత్సరంలోనే భవన నిర్మాణ కార్మిక సంక్షేమ చట్టాన్ని తీసుకురావడం కోసం కృషి చేయడం జరిగింది అని ఆన్లైన్ విధానం ప్రవేశపెట్టిన తర్వాత పనిచేసే కార్మికులకు తంబు పడక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. తంబు విధానం రద్దు చేసేందుకు పోరాటం నిర్వహించాలని అన్నారు. మోటకొండూరులో 15వ తేదీన జరిగే మూడవ జిల్లా మహాసభను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బొట్ల జహంగీర్, వంగపల్లి నరసింహ ,వంగపల్లి అశోక్, ఎండి పెద్దకాజా, బీరకాయల రాములు, జివిలిక పల్లి గణేష్ ,దామెర మురళి, గజరాజు వెంకటేష్, బీరకాయల మధు, తదితరులు పాల్గొన్నారు.


# ఘనంగా ఎన్ఎస్యూఐ 55వ ఆవిర్భవ దినోత్సవం




**ఆలేరు ఆర్సీ, ఎప్రిల్ 09(తరంగాలు):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణంలో ఇంద్ర కాంగ్రెస్ భవనం వద్ద ఎన్ఎస్యూఐ 55వ ఆవిర్భవ దినోత్సవ సందర్భంగా ఆలేరు మండల ఎన్ఎస్యూఐ అధ్యక్షులు గంధమల్ల నవీన్ కుమార్ పట్టణ అధ్యక్షులు ఉత పవన్ ఆధ్వర్యంలో ఎన్ఎస్యూఐ ఆవిర్భవ దినోత్సవం పురస్కరించుకొని జెండా ఎగరవేయడం జరిగింది.విద్యార్థి నాయకులు విద్యార్థుల పక్షాన విద్యార్థుల సమస్యల కోసం పోరాడుతూ ఎల్లవేళలా విద్యార్థుల సమస్యల కోసం ముందుండి అండగా ఉంటున్న ఎన్ఎస్యూఐ నాయకులకు కార్యకర్తలకు ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆలేరు కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు ఏంఏ ఎజాస్ ,ఎన్ఎస్యూఐ ఆలేరు మున్సిపల్ 7వ వార్డ్ సభ్యులు కాసుల భాస్కర్,ఎన్ఎస్యూఐ నియోజకవర్గ అధ్యక్షులు గడ్డమీద నిఖిల్ గౌడ్, యువజన కాంగ్రెస్ అధ్యక్షులు మండపల్లి మహేష్, కూరెళ్ళ ఉదయ్ గౌడ్, జావిద్, కంది మధు,వల్దేశి మహేష్, సంతోష్, కంసాని మహేష్, విద్యార్థులు, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# పెంచిన గ్యాస్, పెట్రోల్ ధరలను వెంటనే తగ్గించాలి

-బి ఆర్ ఎస్ పార్టీ జిల్లా నాయకులు యశిల్ గౌడ్



**ఆలేరు ఆర్సీ, ఏప్రిల్ 09(తరంగాలు):** నిత్యం ధరలు పెంచుతూ పేదలపై బిజెపి ప్రభుత్వం పెనుబారాలు మోపుతుందని బి ఆర్ ఎస్ పార్టీ జిల్లా నాయకులు, జె వై జి ఫౌండేషన్ అధినేత జడల యశిల్ గౌడ్ అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిత్యం పేదలు వాడుకునే గ్యాస్ నిత్యవసర సరుకుల్ని రోజురోజుకు పెంచుతూ సామాన్యుల జీవితాలను చిన్నాభిన్నం చేస్తుందని అన్నారు. ఎన్నికలు రాగానే ధరలు తగ్గించడం, అయిపోగానే పెంచడం బీజేపీ ప్రభుత్వానికి పరిపాటిగా మారిందని అన్నారు. వెంటనే పెంచిన గ్యాస్, పెట్రోల్ ధరలను తగ్గించాలని లేని పక్షంలో పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని అన్నారు.

తరంగాలు
Tharangalu Daily News Paper

# బిజెపి మండల సమావేశం

ముఖ్య అతిథిగా పొన్నాల శేఖర్ రెడ్డి



**ఆలేరు ఆర్సీ, ఎప్రిల్ 09(తరంగాలు):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలో వైబిఆర్ గార్డెన్లో భారతీయ జనతా పార్టీ మండల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా ఉపాధ్యక్షులు పొన్నాల శేఖర్ రెడ్డి మాట్లాడుతూ పార్టీ ఆవిర్భావ దినోత్సవం వికసిత్ భారత్ కేంద్ర ప్రభుత్వ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్ళు పార్టీని బలోపేతం చేయాలనే అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు బొట్టు కృష్ణ, జిల్లా ఫోక్ పర్సన్ బొబ్బలి ఇంద్రారెడ్డి, జిల్లా కిసాన్ మోర్చ కార్యదర్శి బండారు సత్యనారాయణ, ఓబీసీ మోర్చా మండల పార్టీ అధ్యక్షులు సుధాగాని శ్రీహరి గౌడ్, ఎస్సీ మోర్చా మండల పార్టీ అధ్యక్షులు మేడి సాగర్ ,కార్యదర్శి గజ్జెల్లి మధు ,బీజేవైఎం మండల పార్టీ అధ్యక్షులు పైల ప్రశాంత్, భూత్ అధ్యక్షులు లోడి వెంకటయ్య, రేగటి మచ్చగిరి, మహేష్ ,మండల ఉపాధ్యక్షులు బూడిది నరసింహ, బిజెపి నాయకులు యాస శ్రీనివాస్ రెడ్డి, పరకాల రాంబాబు, డాక్టర్ రాజు, బీజేవైఎం నాయకులు బొజ్జ పవన్, బండారు సాయి, మధు, తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ రజతోత్సవ సభకు విరాళం



**మహబూబాబాద్ జిల్లా బ్యూరో ఏప్రిల్ 09 తరంగాలు:** మహబూబాబాద్ జిల్లా, కురవి మండల, తులస్య తండాకు చెందిన బొడ బాజి తన పెన్షన్ డబ్బుల నుండి 1000 రూపాయలు ఏప్రిల్ 27న జగనన్న బీఆర్ఎస్ రాజతోత్సవ సభకు విరాళంగా అందించిన గిరిజన మహిళ.ఈ నెల 27న వరంగల్ ఎలకతుర్తి లో జరగనున్న బీఆర్ఎస్ రజతోత్సవ మహాసభకు సంబంధించి డోర్నకల్ నియోజకవర్గ కురవి మండల పార్టీ సమన్వయ సమావేశంలో భాగంగా సమావేశం అనంతరం మహబూబాబాద్ జిల్లా, కురవి, తులస్య తండాకు చెందిన బొడ బాజి తన పెన్షన్ డబ్బుల నుండి 1000 రూపాయలు పార్టీకి విరాళంగా ఇచ్చి ఇట్టి మొత్తాన్ని భారాస జిల్లా అధ్యక్షులు మహబూబాబాద్ మాజీ ఎంపీ కవిత మాలోత్ చేతికి అందజేసింది.

# ప్రభుత్వ పాఠశాల ప్రహరీ గోడకూలి నాలుగు నెలలు..

పట్టించుకోని అధికారులు..

ప్రభుత్వ ఆస్తులకు రక్షణ కరువు..



**వర్ధన్నపేట ప్రతినిధి, ఏప్రిల్ 9, తరంగాలు:** మండలంలోని కట్ర్యాల గ్రామంలో ప్రభుత్వ ఆస్తులకు జవాబుదారితనం కరువైంది. ప్రభుత్వ ఆస్తులను రక్షించాల్సిన అధికారులు అలసత్వం ప్రదర్శించడంతో గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల ప్రహరీ గోడ గుర్తుతెలియని వాహనం తగిలి కూలిపోయింది.నాలుగు నెలలు గడుస్తున్న కూలిపోయిన పాఠశాల ప్రహరీ గోడను పట్టించుకున్న నాధుడే కరువయ్యాడు. ప్రమాదానికి గురై కూలిపోయిన పాఠశాల ప్రహరీ గోడ అటు పాఠశాల నిర్వాహకులు, ఇటు గ్రామపంచాయతీ అధికారులు కన్నెత్తి కూడా చూడకపోవడంపై గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ ఆస్తులు రక్షించాల్సిన అధికారులు ఏం చేస్తున్నారని గ్రామస్తులు ప్రశ్నిస్తున్నారు. కట్ర్యాల గ్రామ ప్రత్యేక అధికారిగా ఉన్న ఎమ్మార్వో విజయసాగర్ ప్రమాదానికి గురై కూలిపోయిన గోడను పరిశీలించి కారకులపై చర్యలు తీసుకోవడంతో పాటు.. కూలిన గోడ పట్ల నెలలు గడుస్తున్న నిర్లక్ష్యం వహించిన వారిపై చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు. అలాగే జాతీయ రహదారి నుండి ఊళ్లోకి వచ్చే పాఠశాల ప్రహరీ అనుకుని ఉన్న దారి ప్రమాదాలకు నిలయంగా మారుతుంది. జాతీయ రహదారికి దిగువన ఉన్న రోడ్డు రహదారికి మధ్య బాట సరిగా లేకపోవడంతో పలువురు ప్రమాదానికి గురవుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ప్రహరీ గోడ బాగు చేయడంతో పాటు ఊళ్లోకి వచ్చే దారి ప్రయాణికులకు సౌకర్యంగా మార్చాలని గ్రామస్తులు విజ్ఞప్తి చేస్తున్నారు.

# బిజెపి ఆవిర్భావ దినోత్సవాల సందర్భముగా కేసముద్రం మండల స్థాయి సదస్సు



**కేసముద్రం, ఏప్రిల్ 09, (తరంగాలు)** భారతీయ జనత పార్టీ ఆవిర్భావ దినోత్సవాల సందర్భముగా కేసముద్రం మండల స్థాయి సదస్సు బుధవారం రోజున కేసముద్రం స్టేషన్ సమతా మోడరన్ స్కూల్ ప్రాంగణంలో బీజేపీ మండల అధ్యక్షుడు ఉప్పునూతల రమేష్ అధ్యక్షతన ఘనంగా జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన బీజేపీ జిల్లా కౌన్సిల్ సభ్యుడు గడ్డం అశోక్ కుమార్ మాట్లాడుతూ గతేడాది జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో మంచి సీట్లు, ఓట్లతో పాటు పార్లమెంట్ ఎన్నికల్లో అధికార పార్టీకి ధీటుగా సీట్లను సాధించి, ఈ మధ్య వరుసగా జరిగిన ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో మూడు స్థానాలను కైవసం చేసుకొని ప్రత్యామ్నాయ పార్టీగా ఎదిగామని అన్నారు. త్వరలో రానున్న మున్సిపాలిటీ, పంచాయతీ ఎన్నికల జరగనున్నందున, గ్రామాల్లో పార్టీ బలోపేతానికి కృషి చేస్తూ ఎన్నికలపరంగా,సంస్థాగతంగా బిజెపి అభివృద్ధి పాటుపడాలని కార్యకర్తలకు మార్గనిర్దేశన చేసారు.పార్టీ బలహీనంగా ఉన్నచోట మరింత కష్టపడిపని చేయాలని పిలుపునిచ్చారు.ఈ సదస్సుకు ముఖ్యవక్తగా విచ్చేసిన బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు,న్యాయవాది తుంపిళ్ళ శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రధానమంత్రిగా నరేంద్ర మోదీ 2014 లో బాధ్యతలను స్వీకరించిన అనంతరం స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఎర్రకోటపై నుంచి చేసిన తొలి ఉపన్యాసంలో 'స్వచ్ఛ భారత్' గురించి మాట్లాడినప్పుడు అనేకమంది నవ్వుకున్నారే తప్ప దేశాభివృద్ధికి అది తొలి అడుగు అని భావించి ఊహించలేదన్నారు. అభివృద్ధి చెందుతున్న, కనీస మౌలిక సదుపాయాలు లేని దేశంగా భారత్‌కు ప్రపంచంలో ఉన్న ఇమేజ్‌ను చెరిపివేసి, అభివృద్ధి చెందిన దేశాల సరసన నిలిపేందుకు ఇదే మొదటి చర్య అవుతుందనుకోలేదన్నారు.స్వచ్ఛ భారత్ నుంచి గ్రామాలలో బహిరంగ మలవిసర్జన వరకు అసలు రాజకీయ, ఆర్థిక అంశాలనే భావన కూడా మన రాజకీయ పార్టీలకు అప్పటివరకూ లేదన్నారు.దేశాన్ని అభివృద్ధి పట్టాలను ఎక్కించి,దానిని వికసిత భారతమనే గమ్యానికి చేర్చేందుకు ఇది తొలి యత్నం జరిగిందని అన్నారు.గ్రామీణ,పట్టణ ప్రాంతాల మధ్య అంతరాన్ని తగ్గించేందుకు,మొత్తంగా దేశంలోని ప్రతి పౌరుడు కడుపు నింపుకుని,ఆత్మగౌరవంతో జీవించేందుకు జరుగుతున్న ప్రయత్నాలను మనందరం తెలుసుకోవలసిందే అని ప్రధాని మోడీ చెప్పిన మాట ను గుర్తుకు చేసుకోవని అన్నారు.భౌతిక సంపద,సాంస్కృతిక, ఆధ్యా త్మికతల పరంగా అంబరాన్ని చుంబించిన భారత దేశాన్ని తిరిగి సుప్రతిష్టం చేసేందుకు ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలో రూపొందించిన సంకల్ప పత్రమే 'వికసిత భారత్' 2047 , సంపన్న దేశం లేదా దేశ సౌభాగ్యం అన్నది కేవలం నినాదం కాదన్నారు.సామాజిక పరివర్తనలు, సాంకేతిక ఆవిష్కరణలు, ఆర్థిక సంస్కరణలతో దేశాన్ని అంతర్జాతీయ స్థాయిలో నిలపాలనే కృషికి చుక్కాని ప్రధాని తీసుకున్న ఈ వికసిత భారత్ సంకల్పం అని కార్యకర్తలకు దిశా నిర్దేశనం చేసారు.ప్రధానిగా నరేంద్ర మోడీ బాధ్యతలు స్వీకరించిన మరుక్షణం నుంచే సంస్కరణలకు శ్రీకారం చుట్టారని గుర్తు చేసారు.దేశంలో అత్యంత నిరుపేదలను కూడా దృష్టిలో పెట్టుకుని, అవి వారికి ఏదో ఒకరకంగా లబ్ధి చూకూర్చేలా పథకాలు రూపొందించి అమలు చేశారని,అంతర్జాతీయ స్థాయిలో దేశ హెూదానే మార్చివేసేలా ప్రధాని అమలు చేసిన పథకాలు గ్రామీణ విద్యుదీకరణ, జీఎస్‌టి, స్టార్ట్ అప్ ఇండియా, ఆయుష్మాన్ భారత్, గరీబ్ కళ్యాణ్ అన్నయోజన ( ప్రస్తుత సన్నబియ్యం) పథకం కూడా బిజెపి ప్రభుత్వం అమలు చేస్తున్న పథకం అని ఇంకా అనేక సక్షమ పథకాలు అమలు చేసిన ఘనత ప్రధాని నరేంద్ర మోడీ నేతృత్వం లోని బిజెపి ,మిత్ర పక్షాల ప్రభుత్వ ఘనతేనని వాటి ని బిజెపి శ్రేణులు ప్రజలకు వివరించి ప్రతిపక్షాలు చేస్తున్న అబ్బద్ధపు ప్రహ్చారాన్ని తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు.బిజెపి జిల్లా కౌన్సిల్ సభ్యుడు పొదిల నరసింహ రెడ్డి మాట్లాడుతూ '6 గ్యారంటీలు, 66 హామీలిచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ -9 నెలల్లోనే ప్రజల విశ్వాసం కోల్పోయిందని , కేంద్ర ప్రభుత్వం పేదలకు ఇస్తున్న బియ్యం పేరుతో రాజకియ పబ్బం గడుతూ అబద్దాలను ప్రచారం చేస్తూదని అన్నారు .పార్లమెంట్ ఎన్నికల ఫలితాల తరహాలో స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటాలని ఆ దిశగా అన్ని గ్రామాల బిజెపి అధ్యక్షులు, కార్యదర్శులు, శక్తి కేంద్రం ఇన్చార్జులు, బూత్ అధ్యక్షులు క్రియాశీల సభ్యులు వివిధ మోర్చాల ప్రధాన భాద్యులు, ప్రతినిధులు,బిజెపి శ్రేణుల కష్టపడి పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు ఉప్పునూతల రమేష్ మాట్లాడుతూ అకాల వర్షానికి పాత నస్టాపైన్ రాతులను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని దిమద్న చేసారు, అదేవిధముగా పసల్ భీమ (పంట భీమ) పథకమును రాష్ట్రము లో అమలు చేయాలనీ రాష్ట్ర పభుత్వాన్ని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమానికి బోగోజు నాగేశ్వర చారి కన్వినర్ గా వ్యహరిచగా,కో కన్వీనర్ చలగోల వెంకటేష్, జటోత్ నరేష్, జిల్లా సహాయ కార్యదర్శి రామడుగు వెంకట చారి మండల ప్రధాన కార్యదర్శులు బోనగిరి ఉపేందర్, గాంతి వెంకట్ రెడ్డి , మండల ఉపాధ్యక్షులు వేముల సతీష్ రెడ్డి, మండల నాయకులు మల్యాల రాములు,పూర్ణకంటి భాస్కర్, పోలేపల్లి సంపత్ రెడ్డి,భాష మూడవత్ అశోక్,జంగిటి అనిల్, బానోత్ రమేష్, బెజ్జం సురేష్, పల్స రవీందర్ గౌడ్, భూక్య వరుణ్, గూగులోతు జీవన్, భూక్య బాలాజీ, మూడవత్ అశోక్, కసోజు కృష్ణమాచారి, మహిళ మోర్చా నాయకురాలు చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.

# మార్కెట్ డిమాండ్ ఉన్న పంటల సాగుపై-అవగాహన కార్యక్రమం






**మహబూబాబాద్ జిల్లా బ్యూరో ఏప్రిల్ 09 తరంగాలు:** మార్కెట్ డిమాండ్ ఉన్న పంటల సాగు అవగాహనలో భాగంగా బుధవారం కేసముద్రం, ఇనుగుర్తి, నెల్లికుదురు, తొర్రూరు, డోర్నకల్, తదితర మండలాల్లో మల్బరీ సాగు పై పట్టు పరిశ్రమ శాఖ ఉప సంచాలకులు ముత్యాల రావు అధ్యక్షతన అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఉద్యాన వన మరియు పట్టు పరిశ్రమ శాఖ అధికారి జీనుగు మరియన్న మాట్లాడుతూ ప్రస్తుతం రైతులు సాగు చేస్తున్న వరి, పత్తి, మొక్కజొన్న, మిరప పంటల కు ప్రత్యామ్నాయంగా మార్కెట్ డిమాండ్ ఉన్న మల్బరీ సాగు చేయాలని రైతులందరితో అన్నారు. మల్బరీ సాగు చేస్తూ రైతులకు 2 ఎకరాలకు 3 లక్షలు రూపాయల నికర ఆదాయం పొందుతున్నారన్నారు. మల్బరీ సాగు కు మొక్కల పై, పట్టు పురుగుల పెంపకం షెడ్ నిర్మాణం కు, స్టాండులు, మెటీరియల్ మొదలైన వాటికి 4 లక్షల వరకు రాయితీ ప్రభుత్వం కల్పిస్తుంది అని తెలిపినారు. మొక్క నాటిన నుండి పట్టు గూళ్ళు మార్కెటింగ్ వరకు రైతు లు పాటించవలసిన పలు మేలైన యాజమాన్య పద్ధతులు ను రైతులకు తెలిపినారు. రైతులు బోర్లు, బావులు క్రింద ఆయిల్ పామ్, పండ్ల తోటలు, కూరగాయలు, ఆకు కూరలు, పుదీనా,పూలు, సుగంధ ద్రవ్యాలు, మల్బరీ, మునగ, వెదురు, ఔషధ పంటలు, తదితర మార్కెట్ డిమాండ్ ఉన్న పంటలు సాగు చేసి ఎకరానికి లక్ష రూపాయలు ఆదాయాన్ని పొందాలని తెలిపినారు. ఈ సందర్భంగా మల్బరీ విజయ గాథల కరపత్రాలను ఈ కార్యక్రమంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యాన మరియు పట్టు పరిశ్రమ శాఖ అధికారి జీనుగు మరియన్న, ఖమ్మం మరియు మహబూబాబాద్ జిల్లా పట్టు పరిశ్రమ శాఖ అధికారులు సురేష్, బి.వెంకన్న, రాజయ్య పలువురు అభ్యుదయ రైతులు పాల్గొన్నారు.

# బిజెపి అసత్య ప్రచారాన్ని తిప్పికొట్టాలి.

-రాజ్యాంగ పరిరక్షనే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం.

-ప్రజల్లో అవగాహన పెంచడం కోసమే పాదయాత్ర.




**పరకాల ఏప్రిల్ 9 తరంగాలు** దేశంలో శాంతి, సౌభాగ్యం, సమానత్వం విలువలు పెంపొందించి తద్వారా రాజ్యాంగ పరిరక్షణకు కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని, రాజ్యాంగంపై ప్రజల్లో అవగాహన పెంచడం కోసమే సంవిధాన్ పాదయాత్ర చేస్తున్నట్లు నియోజకవర్గ ఇన్చార్జి బుద్దె పెద్దన్న తెలిపారు. బుధవారం రోజున పరకాల పట్టణంలోని తొమ్మిది, పది, పదకొండు వ వార్డు కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి దారణ వేణుగోపాల్, మంద నాగరాజ్, మాజీ కౌన్సిలర్ పసుల రమేష్, గూడెల్లి సదన్ కుమార్ ఆధ్వర్యంలో పరకాల పట్టణ అధ్యక్షుడు కోయ్యడ శ్రీనివాస్ ఇతర కాంగ్రెస్ నాయకులతో కలిసి జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం రాజ్యాంగం కల్పించిన స్వేచ్ఛ, సమానత్వం, హక్కులను కాలరాస్తుందని విమర్శించారు. మహాత్మా గాంధీ చూపిన శాంతి అహింస మార్గాలను విస్మరించిందని తెలిపారు. దేశ సమగ్రతను కాపాడుకునేందుకు దేశవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ అభియాన్ నినాదంతో ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పరకాల ఏ ఎం సి చైర్మన్ చందుపట్ల రాజిరెడ్డి, సమన్వయ కమిటీ సభ్యులు సోదా రామకృష్ణ, చందుపట్ల రాఘవ రెడ్డి, చిన్నల గౌనాద్, ఒంటెరు రామ్మూర్తి, పోరండ్ల వేణు, దుబాసి వెంకటస్వామి, పసుల రమేష్, గడ్డం శివ, ఒంటెరు శ్రవణ్, మంద నాగరాజు, ఎల్దండి సురేష్, సిలువేరు చిరంజీవి, బండారి కృష్ణ, తదితర నాయకులు పాల్గొన్నారు.

# బిజెపి 45వసంతాలు పూర్తి చేసుకున్నందున బొందుగులలో జెండా ఆవిష్కరణ





**ఆలేరు ఆర్సీ, ఎప్రిల్ 09(తరంగాలు):** యాదాద్రి భువనగిరి జిల్లా రాజపేట మండలం బొందుగుల గ్రామంలో భారతీయ జనతా పార్టీ ఆవిర్భవించి 45 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా నూతనంగా నిర్మించిన భారతీయ జనతా పార్టీ జెండాను ఆవిష్కరించడం జరిగింది. మరియు భారతీయ జనతా పార్టీ కార్యకర్తలతో ఆ గ్రామంలో బైక్ ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు ఊట్కూరి అశోక్ గౌడ్ మరియు బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పడాల శ్రీనివాస్ రావడం జరిగింది. ఈ సందర్భంగా ఉట్కూరి అశోక్ గౌడ్ మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ పేదల కోసం పనిచేసే పార్టీ సబ్బండ వర్గాలకు సంక్షేమ ఫలాలు అందించాలన్న సంకల్పంతో అంత్యోదయ సిద్ధాంతంతో పనిచేస్తుందని అన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ సత్తా చాటాలని అన్నారు. జమిలి ఎన్నికల గురించి ప్రతిపక్షాల తప్పుడు ప్రచారాలని తిప్పి కొట్టాలన్నారు. జెమిలి ఎన్నికల వల్ల ప్రభుత్వానికి ఖర్చు తక్కువవుతుందన్నారు. భారత రాజ్యాంగాన్ని గౌరవించే పార్టీ భారతీయ జనతా పార్టీ అనే ఆ రాజ్యాంగాన్ని రాసిన అంబేద్కర్ను ఓడించిన పార్టీ కాంగ్రెస్ పార్టీ అని అన్నారు. 70 సంవత్సరాలు పరిపాలించి కనీసం అంబేద్కర్ కు భారతరత్న కూడా ఇవ్వలేని కాంగ్రెస్ పార్టీ బిజెపి పార్టీ గురించి మాట్లాడే నైతిక హక్కు లేదన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మేకల రమేష్ ,సీనియర్ నాయకులు కంచర్ల శ్రీనివాస్ రెడ్డి, జిల్లా కౌన్సిలింగ్ మెంబర్ పుట్ట వీరయ్య, సీనియర్ నాయకులు శీలం పాపిరెడ్డి, చాపురాం శ్రీశైలం, మెండు భగవాన్ రెడ్డి, గుజ్జుల రాంచేంద్రం, రాజం నగేష్ యాదవ్, మార్క శివ, ముత్యం రాజు, వట్టెం శ్రీకాంత్ పొనమోయిన రాజు, బండ ఆంజనేయులు, అమరాజు సిద్ధులు, అమరాజు శ్రీనివాస్ , అమరాజ నర్సింలు, గుండగొని అజిత్, కోనేటి శ్రీరామ్ , తరిగొప్పుల భాస్కర్, రాజమయిన కుమార్ ,కోనేటి శ్రవణ్ ,కాకల్లా నవీన్, పిట్టల పోచయ్య, మునిగంటి వెంకటేష్, చెల్మనపల్లి పుల్లయ్య, చెప్పాల శ్రీశైలం, తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ నిర్మాణాలకు అధికారుల అండ...!

**-కుర్చీవేసుకొని కూసోవాలా..!**

**-నాయకుల ఒత్తిడితో చచ్చిపోతున్నాం..**

**-టౌన్ ప్లానింగ్ అధికారుల వింత సమధానం**

**హనుమకొండ ప్రతినిధి, ఏప్రిల్ 9,తరంగాలు:** హనుమకొండ నగరంలో టౌన్ ప్లానింగ్ అధికారులు అక్రమ నిర్మాణాలకు అండగా ఉంటున్నారు. భీమారం పరిధిలోని హెచ్డిఎఫ్సి బ్యాంకు వెనకాల నిబంధనలకు విరుద్ధంగా అక్రమ నిర్మాణం చేస్తుంటే టౌన్ ప్లానింగ్ అధికారులు మూడుసార్లు అక్రమ నిర్మాణం జరుగుతున్న ప్రాంతాన్ని సందర్శించారు తప్ప అక్రమ నిర్మాణం పై ఎలాంటి చర్యలు తీసుకోకుండా నోటీసులు ఇచ్చాం అనే పేరుతో కాలయాపన చేస్తూ అక్రమ నిర్మాణదారుణకి అధికారులు సపోర్ట్ చేస్తూ పొంతనలేని సమాధానాలు చెబుతున్నారు. ఫిర్యాదు చేసిన వారికి మేము కుర్చీ వేసుకొని కాపలాకాయాలంటూ మాకు రాజకీయ నాయకులతో ఒత్తిడి ఉందంటూ పొంతన లేని సమాధానాలు చెప్తూ అక్రమంగా నిర్మాణం చేస్తున్న వారిపై ఎలాంటి చర్యలు తీసుకోకుండా టౌన్ ప్లానింగ్ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.



# కంకర బోర్డ్ ప్రభుత్వ పాఠశాల భూమి కబ్జా

**-డి ఎస్ ఎఫ్ ఐ -ఎల్ ఎస్ ఓ ఆధ్వర్యంలో మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోనీ కంకరపాడు ప్రభుత్వ పాఠశాల ఎదుట స్థలాన్ని పరిశీలించి నిరసన**

**-డి ఎస్ ఎఫ్ ఐ రాష్ట్ర నాయకులు గుగులోతు సూర్య ప్రకాష్ - ఎల్ ఎస్ ఓ జిల్లా అధ్యక్షులు శివ వర్మ నాయక్.**

**-తక్షణమే ప్రభుత్వ అధికారులు స్పందించి ఆ భూమిని సర్వే చేసి, భూమిని కబ్జా చేసిన వారిపై చర్యలు తీసుకొని, చుట్టూ కాంపౌండ్ వాల్ నిర్మించాలని డిమాండ్ చేశారు.**

మహబూబాబాద్ జిల్లా బ్యూరో ఏప్రిల్ 09 తరంగాలు: మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో నడిబొడ్డున కబ్జాకు గురైన కంకరబోర్డ్ ప్రభుత్వ పాఠశాల భూమిని కాపాడాలని బుధవారం మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో డి ఎస్ ఎఫ్ ఐ - ఎల్ ఎస్ ఓ సంఘాల ఆధ్వర్యంలో పాఠశాల స్థలాన్ని పరిశీలించి పాఠశాల ఎదుట నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా డిఎస్ఎఫ్ఐ రాష్ట్ర నాయకులు గుగులోతు సూర్య ప్రకాష్, ఎల్ఎస్ఓ జిల్లా అధ్యక్షులు శివ వర్మ లు మాట్లాడుతూ. జిల్లా కేంద్రంలో నడిబొడ్డున ఉన్న కంకర




బోర్డు పాఠశాల స్థలం 4 ఎకరాల 3 గుంటల స్థలం ఉంటే నేడు కేవలం 2 ఎకరాలకే పరిమితమైందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ భూమిని పరిరక్షించాల్సిన ప్రభుత్వాధికారులు ఎందుకు నిర్లక్ష్యం వహిస్తున్నారని, పాఠశాల స్థలం కబ్జాకు గురవుతుంటే కనీసం ఎందుకు పట్టించుకోవడంలేదని ధ్వజమెత్తారు గతంలో అనేకసార్లు విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో కలెక్టర్ కి, మున్సిపాలిటీ అధికారులకు వినతి పత్రాలు ఇచ్చిన, ఆందోళనలు చేసిన ఫలితం లేకుండా పోయిందని దిగ్భ్రాంతి చెందారు. రోజురోజుకీ పాఠశాల భూమి మాయమైపోతుందని దీనిని ప్రభుత్వ అధికారులు తక్షణమే స్పందించి కబ్జా చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పాఠశాలకు ప్రహరీ లేక పరీక్ష కేంద్రాన్ని తొలగించారు అని, దీని ద్వారా విద్యార్థులు అనేక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. పాఠశాల చుట్టూ వాహనాల రాకపోకలు సాగిస్తుండటంతో, రహదారులు బంద్ చేసిన, బోర్డులు పెట్టిన, పైపులు పెట్టిన అయిన కూడా వగదారులు నిత్యం రాకపోకలు చేస్తుండటంతో విద్యార్థులు సౌండ్ పొల్యూషన్ తో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు... తక్షణమే ఇప్పటికైనా ఉన్నతాధికారులు, ప్రభుత్వ ప్రజా ప్రతినిధులు స్పందించి భూమిని కాపాడాలని, పాఠశాల చుట్టు ప్రహరీ గోడ ఏర్పాట్లు చేయాలని లేనియెడల భారత ప్రజాతంత్ర విద్యార్థి సంఘం, డిఎస్ఎఫ్ఐ - ఎల్ ఎస్ ఓ, ఇతర విద్యార్థి సంఘాలను కలుపుకొని, విద్యార్థులను ఏకం చేసి ఆందోళన కార్యక్రమాలు చేస్తామనిహెచ్చరించారు....

ఈ కార్యక్రమంలో డి ఎస్ ఎఫ్ ఐ -ఎల్ ఎస్ ఓ- జిల్లా నేతలు ప్రవీణ్, జవహర్ లాల్,రమేష్, నరేష్,చంటి, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

# కల్వకుంట్ల కవిత ధర్నా చౌక్ దీక్ష రాజకీయ కుట్ర

**టిపిసిసి గీత సెల్ సెక్రెటరీ రావుల వెంకట రమేష్ గౌడ్**



**వరంగల్ ప్రతినిధి,ఏప్రిల్ 9, తరంగాలు :** అసెంబ్లీ ఆవరణలో మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహం ఏర్పాటు చేయాలని ఎమ్మెల్సీ కవిత దీక్షకు దిగడం కల్వకుంట్ల కుటుంబం రూపొందించిన రాజకీయ కుట్ర తప్ప మరొకటి కాదని టీపీసీసీ గీత సెల్ సెక్రటరీ రావుల వెంకట రమేష్ గౌడ్ అన్నారు. బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ కవిత తండ్రి కేసిఆర్ పదేళ్లు సీఎంగా ఉన్నప్పుడు ఈ డిమాండ్లు ఎందుకు లేవనెత్తలేదని ప్రశ్నించారు..? రాజకీయాలు విద్య,ఉద్యోగ రంగాల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించే బిల్లును ఆమోదించింది కాంగ్రెస్ పార్టీ అని స్పష్టం చేశారు.

# పేదలు కలలుగన్న తెలంగాణ ఇదే

**-ఎమ్మెల్యే యశస్విని రెడ్డి**

**-పేదింటిపెద్దవ్వతో కలిసి ప్రభుత్వ సన్న బియ్యం అన్నాన్ని రుచి చూసిన ఎమ్మెల్యే, కలెక్టర్**

**-సన్నబియ్యం పంపిణీ పేదల ఆత్మగౌరవ పథకం**

**-పేదింట్లో పెద్ద కొడుకులా సీఎం రేవంత్ రెడ్డి ని పేదలు దీవిస్తున్నారు**



**వరంగల్ ,ఏప్రిల్ 09, (తరంగాలు)** రాయపర్తి మండలం కోలన్ పల్లి గ్రామంలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు వెళ్తు ఒక పేదింటి పెద్దవ్వ ఇంటికి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి , వరంగల్ కలెక్టర్ ,వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నరుకుడు వెంకటయ్య వెళ్లి పెద్దవ్వ ప్రభుత్వ సన్నబియ్యంతో వండిన మధ్యాహ్న సహా పంక్తి భోజనం చేశారు పేదింటి పెద్దవ్వ వండిన భోజనం బాగుందని, పేదింటి పెద్ద కొడుకులా సీఎం రేవంత్ రెడ్డి ని పేదలు దీవిస్తున్నారని ఎమ్మెల్యే అన్నారు.

# మొక్కజొన్న రైతు ప్రదక్షిణ క్షేత్రం..

**ఈ కార్యక్రమంలో పాల్గొన్న సాయిరాం సీడ్స్ బత్తిని రాజు**



**వరంగల్ జిల్లా:- ఏప్రిల్ 09, (తరంగాలు)** బుధవారం రోజున దామర మండలం లేదల్ల గ్రామం లో నవభారత్ కంపెనీ వారి హైబ్రిడ్ మొక్క జొన్న రకం రాజా అనే వెరైటీ నీ లేదల్ల గ్రామానికి చెందిన దాసరి కట్టయ్య అనే రైతు చేనులో రైతు ప్రదర్శన చేయడం జరిగింది చుట్టూ పక్కల గ్రామాల రైతులు పాల్గొన్నారు ఈ కార్యక్రమం లో వరంగల్ డిస్టిబ్యూటర్ సాయిరామ్ సీడ్స్ & పెస్టిసిడ్స్ బత్తిని రాజు యాదవ్ వరంగల్ జిల్లా టెర్రటరీ మేనేజర్ మామిళ్ళ సంతోష్ రెడ్డి మరియు ఎండిఓ రఘు తాళ్లపల్లి రాజు కత్తుల ప్రకాష్ పెంట లింగయ్య భాగాని చందర్ వీరన్న తదితరులు పాల్గొన్నారు

# చదువుతోనే విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు

**- ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య**

**- వర్ధన్నపేట ఎంఈఓ మామిండ్ల శ్రీధర్**

**వర్ధన్నపేట ప్రతినిధి, ఏప్రిల్ 9,తరంగాలు:** ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య అందుతుందని, విద్యార్థులు శ్రద్ధతో చదువుకొని బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని వర్ధన్నపేట ఎంఈఓ మామిడ్ల శ్రీధర్ అన్నారు. బుధవారం వర్ధన్నపేట ప్రాథమిక పాఠశాలలో ఏర్పాటుచేసిన విద్యార్థుల అనువల్ డే కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. పాఠశాలలో ఏర్పాటుచేసిన సాంస్కృతిక కార్యక్రమాలను తిలకించి ఆనందించారు. ప్రతిభ కనపర్చిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు బ్యూలా అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఎంఈఓ శ్రీధర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు కార్పొరేట్ స్థాయి విద్యను అందించేందుకు ప్రభుత్వము కృషి చేస్తుందని అన్నారు. ప్రస్తుత ప్రభుత్వం కార్పోరేట్ స్థాయి విద్యను అందించేందుకు ప్రత్యేక విద్యా కమిషన్ను వేయడం జరిగిందన్నారు. ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులు కల్పించేందుకు ప్రత్యేక నిధులు కేటాయించి విద్యార్థులకు ఏఐ టెక్నాలజీతో ఉచితంగా కంప్యూటర్ విద్య అందించేందుకు 50 పైన విద్యార్థులు ఉన్న పాఠశాలకు ఐదు కంప్యూటర్లను కేటాయించి కంప్యూటర్ విద్యను బోధించేందుకు ఉపాధ్యాయులకు ప్రత్యేక శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు.



రానున్న రోజులలో ప్రభుత్వ పాఠశాలలోనే చదువుకునే విధంగా ప్రభుత్వ ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని పేర్కొన్నారు. విద్యతోపాటు ఉచితంగా పుస్తకాలు, మధ్యాహ్న భోజనం వసతి, రెండు జతల యూనిఫామ్ అందించడం



జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాజకుమారి, అనిత, మహమ్మద్ రహీం, తాళ్లపల్లి శ్రీనివాస్, గుడికందుల సురేష్, గాయాల సుమన్, తదితరులు పాల్గొన్నారు.

# వడ దెబ్బతో వ్యవసాయ కూలీ మృతి..



**పరకాల ఏప్రిల్ 9 తరంగాలు**
పరకాల మున్సిపాలిటీ విలీన గ్రామం సీతారాంపురంకు చెందిన కుసుంబ మోతే రావు రోజువారి కూలీ పని చేసుకుంటూ కుటుంబాన్ని పోషించేవాడు. రోజువారి లాగే ఏప్రిల్ 8న కూలి పనికి వెళ్తూ వడదెబ్బ తాకడంతో మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలియజేశారు. కుటుంబ యజమాని మరణించడంతో శోకసముద్రంలో మునిగిపోయారు. మోతే రావుకు భార్య కుమారుడు కూతురు ఉన్నారు.

# ఆరోగ్య జిల్లాగా మార్చాలి

**ఆరోగ్య సిబ్బంది అందరూ సమన్వయంతో పని చేయాలి**
**డిప్యూటీ మాస్ మీడియా అధికారి అనిల్ కుమార్**



**వరంగల్ ప్రతినిధి, ఏప్రిల్ 9,తరంగాలు :**
ప్రభుత్వము నిర్దేశించిన లక్ష్యాలను చేరుకోవడానికి ఆశా కార్యకర్త నుండి అందరూ సమన్వయంతో పనిచేసి తగిన ఫలితాలు రాబట్టి జిల్లాను ఆరోగ్య జిల్లాగా మార్చుడానికి ప్రయత్నం చేయాలని డిప్యూటీ మాస్ మీడియా అధికారి అనిల్ కుమార్ కోరారు.బుధవారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి సాంబశివరావు ఆదేశాల మేరకు ఆయుష్మాన్ ఆరోగ్య మందిరము పైడిపల్లి లో డిప్యూటీ మాస్ మీడియా అధికారి అనిల్ కుమార్ పర్యటించి రొటీన్ ఇమినైజేషన్ సెషన్ పర్యవేక్షించారు. అనంతరము ఇమినైజేషన్ యొక్క ప్రాముఖ్యత గురించి వివరించారు. ఎండాకాలంలో వచ్చు సాధారణ ఆరోగ్య సమస్యలు హీట్ స్ట్రోక్, నీళ్ల విరేచనాలు, బంక విరోచనాలు,చర్మవ్యాధులు మొదలగు వాటిపై తీసుకోవలసిన జాగ్రత్తల గురించి అవగాహన కల్పించారు.ప్రతి ఆరోగ్య మందిరంలో ఓఆర్ఎస్ కార్నర్ నిర్మించాలని,ప్రజలకు ఎలాంటి ఆరోగ్య సమస్యలు వచ్చిన తగిన చికిత్సలు అందించాలని, ఎండాకాలంలో వచ్చు సమస్యలపై అవగాహన కల్పించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డెమో అనిల్ కుమార్, ఆరోగ్య కార్యకర్త యశోద ,ఆశా కార్యకర్తలు తిరుపతమ్మ ,యశోద, జ్యోతి ,అనిత ,ప్రభ, పద్మ, సుమలత, గాయత్రి తదితరులు పాల్గొన్నారు.

## వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే డిసిసి అధ్యక్షులు

**నారాయణపేట :ఏప్రిల్ 09, (తరంగాలు)**
లాలుకోట చౌరస్తా దగ్గర తీ లేరు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన నారాయణపేట ఎమ్మెల్యే చిట్టెం పర్ణిక రెడ్డి గారు & నారాయణపేట డిసిసి అధ్యక్షులు, కే ప్రశాంత్ కుమార్ రెడ్డి & పి ఎ ఎస్ చైర్మన్, జి రాజేందర్ గౌడ, ఓబీసీ జిల్లా అధ్యక్షులు ,గొల్ల కృష్ణయ్య గారు, సూర్య మోహన్, అంజిరెడ్డి ,నీలి రవి, తిమ్మారెడ్డి, కాంగ్రెస్ నాయకులు & కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# అకాల వర్షానికి దెబ్బతిన్న ఇండ్లను,పంటలను పరిశీలించిన ఎమ్మెల్యే...





**-అకాల వర్షం.. అపార నష్టం.. రైతన్నపై ప్రకృతీ పగబట్టినట్టుంది!**
**-పంట నష్టపోయిన రైతులను ఆదుకుంట... ఎమ్మెల్యే డా.మురళీ నాయక్**



**కేసముద్రం,ఏప్రిల్ 09, (తరంగాలు)**
కేసముద్రం మండలంలో రెండు రోజుల నుండి కురిసిన భారీ వర్షాలు వడగండ్ల వర్షం వలన రైతుల వరి,మిర్చి పంటలును మహబూబాబాద్ శాసన సభ్యులు డాక్టర్ భూక్యా మురళి నాయక్ పరిశీలించారు.మండలంలోని నారాయణపురం, పీక్లా తండా వనాలకుంట తండా, పెద్ద మోరి తండ, బిచ్చ నాయక్ తండ, రాజీవ్ నగర్ తండ, రంగాపురం, బెరువాడ, మంచ తండ , లలో నష్టపోయిన రైతుల పంట పొలాలను పరిశీలించి జిల్లా అధికారులను, మరియు మండల వ్యవసాయ అధికారులను నష్టపోయిన ప్రతి రైతు పంట చేనులను చూసి రైతులకు న్యాయం జరిగే విధంగా పార్టీలతో సంబంధం లేకుండా ప్రతి రైతు నష్టం జరిగిన దానిని నమోదు చేసి మొత్తం నష్టం యొక్క అంచనాను తయారుచేసి నివేదిక ఇవ్వవలసిందిగా అధికారులను ఆదేశించడం జరిగింది.జరిగిన నష్టాన్ని సీఎం దృష్టికి తీసుకుపోయి రైతుల న్యాయం జరిగే విధంగా చేస్తానని, ఎవరు అధైర్య పడవద్దు అని బాధిత కుటుంబాలకు భరోసా ఇవ్వడం జరిగింది. శాసనసభ్యుల తో పాటు మార్కెట్ కమిటీ చైర్మన్ గంట సంజీవరెడ్డి, పిసిసి సభ్యులు దస్రు నాయక్, డిసిసి ఉపాధ్యక్షులు అంబటి మహేందర్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అల్లం నాగేశ్వరరావు, మాజీ సింగిల్ విండో చైర్మన్ బండారు వెంకన్న, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సురేష్ నాయక్, ట్రాన్స్పోర్ట్ అథారిటీ మెంబర్ రావుల మురళి, బండారు దయాకర్, కదిరే సురేందర్, మాజీ ఎంపిటిసి బాలు నాయక్, వ్యవసాయ అధికారులు, బి. వెంకన్న, రైతులు పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సాధారణ ప్రసవాలను ప్రోత్సహించాలి

**-జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి సాంబశివరావు**



**ఏప్రిల్ 09, (తరంగాలు)**
అనవసరమైన శస్త్రచికిత్సలు చేయకుండా సాధారణ ప్రసావాలను ప్రోత్సహించాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి సాంబశివరావు అన్నారు. బుధవారం సంగెం మండలం తీగలవేణి ఆయుష్మాన్ ఆరోగ్యం మందిరమును జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి సాంబశివరావు ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా వైద్యాధికారులను , వైద్య సిబ్బందిని ప్రజలకు అందించవలసిన సేవల గురించి, సమయపాలన గురించి వివరించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి సాంబశివరావు మాట్లాడుతూ ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను చేరుకోవాలని, మాతా శిశు సంరక్షణ, ప్రభుత్వ హాస్పిటల్ లో డెలివరీలు, వ్యాధి నిరోధక టీకాలు, అందించాలని కోరారు. సంక్రమిత వ్యాధులు, అసంక్రమిత వ్యాధులు, నిర్ధారణ పరీక్షలు చేయించి తగు చికిత్సలు అందించాలన్నారు.ప్రజలు వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది సూచనలు పాటిస్తూ ఆరోగ్యంగా ఉండడానికి ప్రయత్నం చేయాలన్నారు.ఏమైనా ఆరోగ్య సమస్యలు వచ్చినట్లయితే వెంటనే వైద్య సిబ్బంది ద్వారా తగు చికిత్సలు తీసుకోవాలన్నారు.
ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు మరియు పల్లె



దవఖానాలు ప్రజల ఆరోగ్య అవసరాల కోసం ఏర్పాటు చేయడం జరిగిందికాబట్టి సిబ్బంది సమయపాలన పాటించి ప్రజలకు నాణ్యమైన ఆరోగ్య సేవలు అందించాలని కోరారు.సమయపాలన పాటించని ఉద్యోగులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఎండాకాలంలో వచ్చే ఆరోగ్య సమస్యలు నీళ్ల విరోచనాలు, బంక విరోచనాలు, అంటువ్యాధులు, వడదెబ్బ గురించి ప్రజలలో అవగాహన కల్పించాలని మరియు ఎలాంటి వ్యాధులకు గురి అయిన వెంటనే వారికి తగిన చికిత్సలు అందించాలని కోరారు. ఎండాకాలంలో ప్రతి ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాలలో మరియు ఆరోగ్య కేంద్రాలలో ఓఆర్ఎస్ ప్యాకెట్లు ఓఆర్ఎస్ కార్నర్ పెట్టాలన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి సాంబశివరావు,స్థానిక పల్లె దవఖాన డాక్టర్లు , ఎల్ది కంప్యూటర్ నాగరాజు, వైద్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# దళారులను నమ్మి మోసపోవద్దు



**-పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి**



**రాయపర్తి,ఏప్రిల్ 9,తరంగాలు**
రైతులు ధాన్యంను విక్రయించేందుకు కొనుగోలు కేంద్రానికి తీసుకురావాలని, దళారులను నమ్మి మోసపోవద్దని పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి సూచించారు. వరంగల్ జిల్లా రాయపర్తి మండలంలోని, కోలన్ పల్లి గ్రామం రాయపర్తి మండల కేంద్రం లలో, పాక్స్ వారి ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను బుధవారం జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదతో కలసిపాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ సన్నరకం వడ్లకు క్వింటాకు 500 రూపాయల బోనస్ ఇస్తున్నామని, రైతులకు ఏ ఇబ్బంది ఉన్నా తన దృష్టికి తీసుకురావాలని కోరారు.రైతులు కొనుగోలు కేంద్రానికి నాణ్యమైన ధాన్యం తీసుకురావాలని సూచించారు. నియోజకవర్గంలో ప్రతి రైతుకు అందుబాటులో కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. చివరి గింజ వరకు కొంటామని అన్నారు.

## రైతులకు మౌలిక సదుపాయాలు కల్పించాలి




**జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద**



వేసవి నేపథ్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వచ్చే రైతులకు మౌలిక సదుపాయాలు కల్పించాలని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద సూచించారు. చల్లని తాగునీరు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు, నీడ ఉండెలా చూసుకోవాలని అన్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద అవసరమైన గన్నీ బ్యాగులు, టార్పాలిన్ సంచులు, ప్యాడిక్లీనర్, తేమ యంత్రాలు, వెయింగ్ యంత్రాలు అందు బాటులో పెట్టుకోవాలని అన్నారు. కొనుగోలు కేంద్రాల లో త్రి ఫేస్ కరెంట్ తప్పని సరిగా ఉండాలని తెలిపారు. మాయిశ్చరైజ్ శాతాన్ని 17 కు తగ్గ కుండా చూసుకోవాలని, కొనుగోలు కేంద్రాల్లో సన్న రకం దొడ్డు రకం వేరు వేరుగా రెండు బ్యానర్స్ ఏర్పాటు చేసి సన్న రకం ధాన్యానికి గ్రీన్ స్టెన్సిల్,దొడ్డు రకం దాన్యం కు ఎరుపు రంగు స్టెన్సిల్ ముద్రవేసి వేరు వేరుగా ట్రన్స్పోర్ట్ చేయవలసిందిగా సూచించారు.ఈ కార్యక్రమానికి డిసిఓ నీరజ,డి ఆర్ డి ఓ కౌసల్య దేవి,డిసిఎస్ఓ కిష్టయ్య, డి ఎం సివిల్ సప్లై సంధ్యారాణి, తహసిల్దార్ శ్రీనివాస్, సంబంధిత ఎంపీడీవో సొసైటీ ఛైర్మెన్,తదితరులు పాల్గొన్నారు.

# బిజినెస్

## నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్ సూచీలు



దేశీయంగా పరిస్థితులు బాగానే ఉన్నప్పటికీ అంతర్జాతీయ మార్కెట్ల ప్రభావంతో భారత స్టాక్ మార్కెట్ సూచీలు నష్టాలతో ప్రారంభమై, నష్టాల్లోనే ముగిశాయి. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించిన టారిఫ్‌లతో చైనా ధీటుగా జవాబిస్తుండటంతో అంతర్జాతీయంగా తీవ్ర ప్రతికూల పరిస్థితులు ఏర్పడ్డాయి. ఆర్‌బీఐ పరపతి విధాన సమీక్ష నిర్ణయాల్లో భాగంగా రేట్ కట్ ప్రకటించినా దాని ప్రభావం భారత స్టాక్ మార్కెట్స్ మీద బ్యాంక్ నిఫ్టీ సూచీ మీదా పెద్దగా ప్రభావం చూపలేకపోయింది. చైనాకు ప్రతిఘటనగా అమెరికా మళ్లీ కొత్తగా విధించిన 104 శాతం సుంకాలతో ఆసియా, యూరప్, అమెరికా మార్కెట్లు అన్నీనష్టాల్లోకి జారుకున్నాయి. అంతర్జాతీయ మార్కెట్లలోని ఈ ప్రతికూల సంకేతాల నడుమ ఈ ఉదయం మొదలైన మన దేశీయ సూచీలు బుధవారం ట్రేడింగ్‌ను నష్టాలతో ప్రారంభించిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలోనే ఇన్వెస్టర్లు రోజంతా కూడా చాలా అప్రమత్తతతో వ్యవహరించారు. దీంతో మార్కెట్ ఏ దశలోనూ పుంజుకోలేకపోయింది. ఇక, ఇవాళ మార్కెట్లు ముగిసే సమయానికి సెన్సెక్స్ 379.93 పాయింట్లు నష్టంతో 73,847.15 వద్ద ముగిసింది. నిఫ్టీ 136.70 పాయింట్లు కుంగి 22,399.15 వద్ద క్లోజ్ అయింది. బ్యాంక్ నిఫ్టీ సూచీ 270.85 పాయింట్లు పతనమై 50,240.15 దగ్గర ముగిసింది. డాలర్‌తో పోలిస్తే రూపాయి మారకం విలువ 86.45 వద్ద ఉంది. మరోవైపు, బీజింగ్ నుంచి వచ్చే దిగుమతులపై అమెరికా ఏకంగా 104శాతం టారిఫ్‌లు ప్రకటించిన నేపథ్యంలో అమెరికా కాలమానం ప్రకారం ఏప్రిల్ 9 నుంచి ఈ సుంకాలు అమల్లోకి రానున్నాయి.

## బీఎస్ఎన్ఎల్ యూజర్లకు గుడ్‌న్యూస్..

### రూ.251తో సూపర్ ప్లాన్

రూ.251 ధరతో కొత్త రీఛార్జ్ ప్లాన్‌ను ప్రవేశపెట్టింది. ఇది డేటా వోచర్ అంటే ఇందులో మరే ఇతర సేవలు అంటే కాలింగ్, ఎస్ఎంఎస్ సేవలు ఉండవు. ఈ ఐపీఎల్ 2025 సీజన్‌లో మొబైల్ డేటాను ఎక్కువగా వినియోగించే వినియోగదారులను లక్ష్యంగా చేసుకుని రూ.251 డేటా వోచర్ ప్లాన్‌ను బీఎస్ఎన్ఎల్ తీసుకొచ్చింది. రూ. 251తో 251 జీబీ డేటా అందిస్తుంది. అంటే ఒక్కరూపాయికే 1 జీబీ డేటా అందిస్తోంది. యాక్టివ్ ప్లాన్‌తో సంబంధం లేకుండా 60 రోజుల కాలపరిమితితో 251 జీబీ డేటాను ఉపయోగించుకోవచ్చు. అయితే, చెల్లుబాటు అయ్యే బేస్ ప్లాన్ లేకుండా ఈ డేటా వోచర్‌ను యాక్టివేట్ చేయడం సాధ్యం కాదు. ఇక ఇటీవల బీఎస్ఎన్ఎల్ నెలకు రూ. 999 ధరకే కొత్త బ్రాడ్‌బ్యాండ్ ప్లాన్‌ను తీసుకొచ్చింది. ఇది 200 ఎంబీపీఎస్ స్పీడ్‌తో 5000 జీబీ డేటాను అందిస్తోంది. బీఎస్ఎన్ఎల్ మాత్రమే కాకుండా ఎయిర్‌టెల్ కూడా ఇటీవల ఉచిత జియో హాట్‌స్టార్ సబ్‌స్క్రిప్షన్ తో రెండు కొత్త క్రికెట్ ప్లాన్లను ప్రవేశపెట్టింది. ఎయిర్‌టెల్ నుంచి రూ.100 రీఛార్జ్ ప్లాన్ మొత్తం 5జీబీ డేటాతో పాటు జియో హాట్‌స్టార్ కు ఒక నెల ఉచిత యాక్సెస్ ను అందిస్తోంది. అలాగే రూ.195 ధర గల మరో ప్లాన్ 15జీబీ డేటాతో పాటు 90 రోజుల జియో హాట్‌స్టార్ ఉచిత సబ్‌స్క్రిప్షన్ ను అందిస్తోంది.

## హ్యూందాయ్ నయా వేరియంట్ విడుదల.. సీఎన్‌జీ లవర్స్‌కు ఇక పండగే..!

ప్రముఖ కార్ల తయారీ సంస్థ హ్యుందాయ్ ఎక్స్‌టర్ హెచ్‌వై- సీఎన్‌జీ డ్యుయో లైనప్‌లో ఈఎక్స్ అనే కొత్త ట్రిమ్‌ను విడుల చేస్తున్నట్లు ప్రకటించింది. ఈ వేరియంట్ ధర రూ. 7.50 లక్షలు (ఎక్స్-షోరూమ్) నుంచి ప్రారంభించింది. ముఖ్యంగా వినియోగదారులకు విస్తృత ఎంపికలను అందించాలనే ఉద్దేశంతో ఈ కొత్త కారును విడుదల చేస్తున్నట్లు కంపెనీ ప్రతినిధులు చెబుతున్నారు. ఈ కారును ప్రత్యేకంగా జెన్ ఎంజెడ్ కస్టమర్ల కోసం రూపొందించారు. అత్యాధునిక సాంకేతికతతో పాటు సమర్థవంతమైన డబుల్-ఇంధన ఎంపిక వంటి ఆఫర్‌లను అందిస్తుంది. ఈ కారు కొనుగోలు ఆసక్తి ఉన్న కస్టమర్‌లు దేశవ్యాప్తంగా ఉన్న హ్యుందాయ్ అధీకృత డీలర్ల ద్వారా ఈ కారును ప్రీ-బుక్ చేసుకోవచ్చని కంపెనీ ప్రతినిధులు చెబుతున్నారు.



ఎక్స్‌టర్ హై-సీఎన్‌జీ డుయో ఎక్స్ వేరియంట్‌ను ప్రత్యేకంగా ఆకట్టుకోవడానికి విస్తృత శ్రేణి ట్రెండింగ్ ఫీచర్స్‌తో అందిస్తున్నారు. స్టాండర్డ్‌గా ఆరు ఎయిర్‌బ్యాగులు, 10.67 సెం.మీ (4.2) కలర్ టీఎఫ్‌టీ ఎంఐడీతో డిజిటల్ క్లస్టర్, స్లేచర్ హెచ్‌ఎల్‌ఈడీ టెయిల్ లాంప్స్, డ్రైవర్ సీట్ అడ్జస్ట్‌మెంట్, కీలెస్ ఎంట్రీ, ఇంటిగ్రేటెడ్ టర్న్ ఇండికేటర్‌లతో ఆటోమేటిక్ ఓఆర్‌వీఎంఎస్, సైడ్‌లో మంచి సైజ్ క్లాడింగ్, రూఫ్ రెయిల్స్ వంటి అధునాతన ఫీచర్లతో అప్‌డేట్ చేశారు. ఇక ఇంటీరియర్ విషయానికి వస్తే 1.2 లీటర్ బై-ఫ్యూయల్ కప్పా పెట్రోల్‌ను హై-సీఎన్‌జీ డ్యుయో యూనిట్ ఆధారంగా పని చేస్తుంది. అలాగే ఈ కారు సీఎన్‌జీ కిలోకు 27.1 కి.మీ మైలేజీ వస్తుంది. ఈ కారు రిలీజ్‌పై హ్యూందాయ్ మోటార్ ఇండియా లిమిటెడ్ హోల్-టైమ్ డైరెక్టర్, చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ తరుణ్ గార్గ్ మాట్లాడుతూ తమ కస్టమర్ల అభివృద్ధి చెందుతున్న అవసరాలను తీర్చే స్మార్ట్ మొబిలిటీ సొల్యూషన్‌లను అందిస్తామని పేర్కొన్నారు. వినియోగదారుల అవసరాలకు అనుగుణంగా

## సోషల్ మీడియాలో ఆర్సీబీకే ఎక్కువ క్రేజ్

**-ఇన్ స్టాలోనూ అత్యధిక ఫాలోవర్స్**
**-ఆర్సీబీ మ్యాచులకే అత్యధిక వ్యూస్**



ఐపీఎల్ లో బడా జట్లు అనగానే టక్కున గుర్తొచ్చే పేర్లు చెన్నై సూపర్ కింగ్స్, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు, ముంబయి ఇండియన్స్. ఆ తర్వాత కోల్‌కతా నైట్ రైడర్స్. ఈ నాలుగు జట్లలో టైటిల్స్ పరంగా చూస్తే.. సీఎస్కే (5), ముంబయి (5), కేకేఆర్ (3) ముందు వరుసలో ఉన్నాయి. ఒక్క టైటిల్ కూడా సాధించకపోయినా క్రేజ్ పరంగా ఈ మూడు జట్లతో సమానంగా ఉంది ఆర్సీబీ. అదీ బెంగళూరు జట్టు ఘనత. వాస్తవంగా చెప్పాలంటే సోషల్ మీడియాలో ఆర్సీబీకే ఎక్కువ క్రేజ్ కనిపిస్తుంటుంది. ఇటీవలే ఇన్ స్టాలోనూ అత్యధిక ఫాలోవర్స్ ఉన్న జట్టుగానూ అవతరించింది. ఇన్‌స్టాగ్రామ్‌లో 17.8 మిలియన్ మంది ఫాలోవర్స్ ను సంపాదించుకుంది. అయితే తాజాగా ఆర్సీబీ మరో ఘనత కూడా సాధించింది. ఐపీఎల్ 2025లో జియో హాట్ స్టార్‌లో ఆర్సీబీ ఆడిన మ్యాచులకే అత్యధిక వ్యూస్ వచ్చాయి. ఓపెనింగ్ మ్యాచ్ ఆర్సీబీ వర్సెస్ కేకేఆర్ మ్యాచ్ 41.7 కోట్లతో అత్యధిక వ్యూస్ అందుకున్న మ్యాచుగా నిలిచింది. ఆ తర్వాత స్థానంలో ఆర్సీబీ వర్సెస్ సీఎస్కే 37.4 కోట్లు, ఆర్సీబీ వర్సెస్ ఎంఐ 34.7 కోట్లు వ్యూస్ దక్కించుకున్నాయి. అంటే ఈ మూడు మ్యాచుల్లోనూ ఆర్సీబీనే ఉండటం విశేషం. ప్రస్తుతం ఈ సీజన్ లో ఈ నాలుగు జట్లలో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరే (ఆర్సీబీ) మంచి ప్రదర్శన చేస్తూ ముందుకెళ్తోంది. ఇప్పటివరకు ఆడిన నాలుగు మ్యాచుల్లో మూడింటిలో గెలిచి పాయింట్ల పట్టికలో 6 పాయింట్లతో మూడో స్థానంలో నిలిచింది. చెన్నై సూపర్ కింగ్స్ (సీఎస్కే) ఆడిన ఐదింటిలో నాలుగింటిలో ఓడిపోయి 2 పాయింట్లతో 9వ స్థానంలో, ముంబయి ఇండియన్స్ (ఎంఐ) ఆడిన ఐదింటిలో నాలుగింటిలో ఓడిపోయి 2 పాయింట్లతో 8వ స్థానంలో, కోల్‌కతా నైట్ రైడర్స్ (కేకేఆర్) ఆడిన ఐదింటిలో మూడింటిలో ఓడిపోయి 4 పాయింట్లతో 6వ స్థానంలో నిలిచాయి.

# స్పోర్ట్స్

## ప్రియాంశ్ ఆర్య విధ్వంసం



ఐపీఎల్ 2025లో భాగంగా చెన్నై సూపర్ కింగ్స్?తో జరిగిన మ్యాచ్‌లో సెంచరీ చేసిన పంజాబ్ కింగ్స్ ప్లేయర్ ప్రియాంశ్ ఆర్య ఒక్కసారిగా అందరి దృష్టిని ఆకర్షించాడు. నాలుగో మ్యాచ్‌లోనూ సెంచరీ బాదేసి అందరినీ ఆకట్టుకున్నాడు. మతీశా పథిరాన, రవిచంద్రన్ అశ్విన్, రవీంద్ర జడేజా వంటి బౌలింగ్‌లో సిక్స్‌ల వర్షం కురిపించాడు. కేవలం 39 బంతుల్లోనే తన తొలి ఐపీఎల్ సెంచరీని ప్రియాంశ్ అందుకున్నాడు. ఓవరాల్‌గా 42 బంతులు ఎదుర్కొన్న దిల్లీ క్రికెటర్, 7 ఫోర్లు, 9 సిక్స్‌లతో 103 పరుగులు చేసి ఆజేయంగా నిలిచాడు. అద్భుతమైన సెంచరీతో చెలరేగిన ఆర్య పలు అరుదైన రికార్డులను తన పేరిట లిఖించుకున్నాడు. ఐపీఎల్‌లో ఫాస్టెస్ట్ సెంచరీ చేసిన నాలుగో ఆటగాడిగా ఎస్ఆర్‌హెచ్ ఓపెనర్ ట్రావిస్ హెడ్ రికార్డును ఆర్య సమం చేశాడు. హెడ్ కూడా ఐపీఎల్ 2024లో ఆర్సీబీపై కేవలం 39 బంతుల్లోనే సెంచరీ చేశాడు. ఈ అరుదైన ఫీట్ సాధించిన జాబితాలో క్రిస్ గేల్(30 బంతులు) అగ్రస్థానంలో ఉన్నాడు. ఆ తర్వాతి స్థానాల్లో యూసఫ్ పఠాన్(37), మిల్లర్(38) ఉన్నారు. ఐపీఎల్‌లో అత్యంత వేగంగా సెంచరీ చేసిన అన్‌క్యాప్‌డ్ ప్లేయర్‌గా రికార్డులకెక్కాడు. ఇప్పటివరకు ఈ రికార్డు షాన్ మార్ష్(58) పేరిట ఉండేది. తాజా మ్యాచ్‌తో మార్ష్ రికార్డును ఆర్య బ్రేక్ చేశాడు. మరోవైపు, ఐపీఎల్‌లో చెన్నై సూపర్ కింగ్స్ జట్టు తరఫున ఫాస్టెస్ట్ సెంచరీ చేసిన ప్లేయర్‌గా ఆర్య రికార్డులకెక్కాడు. ఇప్పటివరకు ఈ రికార్డు శ్రీలంక క్రికెట్ దిగ్గజం సనత్ జై సూర్య పేరిట ఉండేది. జై సూర్య ముంబయి ఇండియన్స్ తరఫున సీఎస్‌కేపై 40 బంతుల్లో సెంచరీ చేశాడు. తాజా మ్యాచ్‌తో జైసూర్యను ఆర్య అధిగమించాడు 2001 జనవరిలో దిల్లీలో జన్మించాడు ప్రియాన్ష్ ఆర్య. అతడి తల్లిదండ్రులు పవన్ ఆర్య, రాధా బాల ఇద్దరూ దిల్లీలోని ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయులుగా పనిచేస్తున్నారు. నగరంలోని అశోక్ విహార్‌లో పెరిగిన ప్రియాన్ష్‌కు చిన్నతనం నుంచే క్రికెట్‌పై ఆసక్తి ఉంది. ప్రియాన్ష్‌కు అతడి తల్లిదండ్రులు సైతం మద్దతు ఇచ్చారు. దీంతో క్రికెట్‌తో పాటు అతడు చదువులోనూ రాణించాడు.

## సుదర్శన్ స్మార్ట్ ఇన్నింగ్స్.. వరుసగా గుజరాత్ నాలుగో విజయం

ఐపీఎల్ 23వ మ్యాచ్‌లో గుజరాత్ టైటాన్స్ రాజస్థాన్ రాయల్స్‌ను 58 పరుగుల తేడాతో ఓడించింది. రాజస్థాన్ జట్టు అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోడీ స్టేడియంలో బౌలింగ్ ఎంచుకుంది. గుజరాత్ 6 వికెట్లు కోల్పోయి 217 పరుగులు చేసింది. సమాధానంగా రాయల్స్ జట్టు 159 పరుగులకు ఆలౌట్ అయింది. గుజరాత్‌కు చెందిన సాయి సుదర్శన్ 82 పరుగుల ఇన్నింగ్స్ ఆడాడు. జోస్ బట్లర్, షారుఖ్ ఖాన్ తలా 36 పరుగులు చేశారు. బౌలింగ్‌లో ప్రసిద్ధ్ కృష్ణ 3 వికెట్లు తీశాడు. సాయి కిషోర్, రషీద్ ఖాన్ చెరో 2 వికెట్లు పడగొట్టారు. రాజస్థాన్ బౌలర్లలో మహేష్ తీక్షణ, తుషార్ దేశ్ పాండే చెరో 2 వికెట్లు పడగొట్టారు. కెప్టెన్ సంజు సామ్సన్ 41 పరుగులు చేశాడు.





# అవును..నేను ఒంటరినే:

## తమన్నా

అవును...నేను ఒంటరినే అంటూ తమన్నా భాటియా సమాధానం ఇచ్చారు. తమన్నా వ్యక్తిగత జీవితం విషయానికి వస్తే.. ఆమె కొన్నేళ్లుగా విజయ్ వర్మతో ప్రేమలో ఉన్న విషయం తెలిసిందే. వారిద్దరూ విడిపోయినట్లు కొన్ని రోజుల నుంచి వార్తలు వస్తున్నాయి. పెళ్లి విషయంలో ఇద్దరి మధ్య అభిప్రాయ బేధాలు తలెత్తాయని, అందుకే బ్రేకప్ చెప్పేసుకున్నారని తెలుస్తోంది. అయితే, బ్రేకప్ వార్తలపై వీరిద్దరూ ఎక్కడా స్పందించలేదు. 'ఓదెల 2'ప్రమోషన్స్‌లో ఫుల్ బిజీగా పాల్గొంటున్న నటి తమన్నా తాజాగా జరిగిన ట్రైలర్ విడుదల ప్రచార కార్యక్రమంలో ఆసక్తికర ఘటన చోటుచేసుకుంది. నటుడు విజయ్ పేరును పరోక్షంగా ప్రస్తావిస్తూ ఒక విలేకరి తమన్నాను ప్రశ్నించారు.దీనిపై ఆమె తనదైన శైలిలో స్పందించారు. విజయ్ అనే పేరు ఎక్కడా రాకుండా ఆమె బదులిచ్చారు. కార్యక్రమంలో తమన్నాతోపాటు- ఇతర చిత్రబృందం పాల్గొంది. ఇందులోభాగంగా ఓ విలేకరి.. మంత్రాలు, తంత్రాలు ఉపయోగించి మీరు ఎవరిమీదనైనా విజయం సాధించాలను కుంటున్నారా అని ప్రశ్నించింది. దీనిపై తమన్నా స్పందిస్తూ.. 'మంత్ర, తంత్రాలతో అలాంటిది జరుగుతుందంటే నేను నమ్మను. ఒకవేళ అదే నిజమైతే మీపై ప్రయోగిస్తా. అందరూ నా చేతుల్లో ఉంటారు. నేను చెప్పింది వింటారు. నేను ఏం చెబితే అదే రాసుకుంటారని ఆమె సరదాగా బదులిచ్చారు. దీనికి సంబంధించిన వీడియో నెట్టింట వైరల్‌గా మారింది. విజయ్ పేరు ప్రస్తావించ డానికి కూడా తమన్నా ఇష్టం చూపించడం లేదని మాట్లాడుకుంటున్నారు. అనంతరం ఆధ్యాత్మిక జీవనం గురించి తమన్నా మాట్లాడారు. 'జీవితంలో మనకు ఎలాంటి సమస్య ఎదురైనా దానినుంచి బయట పడేందుకు ఎదుటి వ్యక్తులపై ఆధారపడాలను కుంటాం. ఆవిధంగా వారి నుంచి మనం సపోర్ట్ పొందుతాం. కానీ, ఆధ్యాత్మిక ప్రయాణంలో నేను ఒక విషయాన్ని నేర్చుకున్నా. ఆనందం లేదా బాధ మన చేతుల్లోనే ఉండాలి. ప్రశ్న ఏదైనా లోతుగా ఆలోచిస్తే సమాధానం కూడా దొరుకుతుందని ఆమె చెప్పారు. 2022లో విడుదలైన 'ఓదెల రైల్వేస్టేషన్'కు కొనసాగింపుగా 'ఓదెల 2' సిద్ధమైంది. ఇందులో తమన్నా శివశక్తిగా కనిపించనున్నారు. అశోక్ తేజ దర్శకుడు. ఏప్రిల్ 17న ఈ సినిమా విడుదల కానుంది.



# లెనిన్‌గా వస్తోన్న అక్కినేని అఖిల్

అఖిల్ అక్కినేని హీరోగా, మురళీ కిషోర్ అబ్బురు దర్శకత్వంలో తెరకెక్కుతున్న చిత్రం 'లెనిన్'. అక్కినేని నాగార్జున, సితార ఎంట్టంల్గ÷న్మెంట్స్ నాగవంశీ నిర్మాతలుగా వ్యవహరిస్తున్న ఈ సినిమాకు తాజాగా 'లెనిన్' అనే టైటిల్‌ను ఖరారు చేశారు. అఖిల్ పుట్టిన రోజును పురస్కరించుకుని లెనిన్ టైటిల్ గ్లింప్స్ ను విడుదల చేశారు. ప్రేమ కన్నా ఏ యుద్ధం హింసాత్మకమైనది కాదు.. అనే ట్యాగ్‌లైన్‌తో రూపొందిన ఈ సినిమా గ్లింప్స్ చూస్తుంటే లవ్, యాక్షన్, రొమాన్స్, డివోషనల్ అంశాలతో తెరకెక్కించినట్టు- క్లియర్‌గా అర్ధమవుతుది. ముఖ్యంగా తమన్ బ్యాగ్రౌండ్ స్కోర్ అదిరిందనే చెప్పాలి. ఇదిలా ఉండగా లెనిన్ టైటిల్ గ్లిమ్స్ సెన్సేషన్ క్రియేట్ చేస్తోంది. యూట్యూబ్ లో టాప్ లో ట్రెండింగ్ అవుతోంది. ఈ విషయాన్ని మూవీ టీమ్ సోషల్ మీడియా ద్వారా తెలిపింది. అఖిల్ ను మునుపెన్నడు చూడని లుక్ లో కనిపించడం అటు ఫ్యాన్స్ తో పాటు- సినీ ప్రేక్షకుల నుండి అద్భుతమైన రెస్పాన్స్ వస్తోంది. ఇక శ్రీలీల ఈ మూవీలో హీరోయిన్‌గా నటిస్తున్న విషయం తెలిసిందే. శ్రీ లీల ఈ సినిమాలో డిఫరెంట్‌గా రెండు జడలలో కనిపించింది. వరుస డిజాస్టర్స్ తర్వాత అటు అఖిల్ ఇటు శ్రీ లీల చేస్తున్న ఈ సినిమాతో సాలిడ్ హిట్ ఇస్తారని ఇరువురి ఫ్యాన్స్ సోషల్ మీడియాలో కామెంట్స్ చేస్తున్నారు.,





# వరుస ఫెయిల్యూర్స్‌తో కావ్య థాపర్ సైలెంట్

గత ఏడాది బాగా హడావుడి చేసిన బ్యూటీ కావ్య థాపర్ ఈ ఏడాది సైలెంట్ అయ్యింది. ఫ్లాప్స్ ఆమె కెరీర్ పై గట్టి దెబ్బే వేశాయి. స్టార్ హీరోలతో జోడీ కట్టినప్పటికీ ఇప్పుడు ఛాన్సుల కోసం వెయిట్ చేస్తోంది. ఈ మాయ ప్రేమేమిటోతో టాలీవుడ్‌లో ఎంట్రీ ఇచ్చిన కావ్య బేబీ ఈ ఏడేళ్లలో పది సినిమాలు కూడా చేయలేకపోయింది. కోలీవుడ్, బాలీవుడ్‌లోకి స్టెప్ ఇన్ అయినా పెద్దగా కలిసి వచ్చిందీ ఏమీ లేదు. ఏక్ మిని కథ, పిచ్చైకారన్ చిత్రాల్లో మంచి ఫెర్ఫామెన్స్ చూపించడంతో టాలీవుడ్ స్టార్ హీరోలతో నటించే ఛాన్సులు కొల్లగొట్టింది కావ్య. అప్పటి వరకు ఏడాదికి ఒక్క మూవీ చేసుకుంటూ వచ్చిన భామ లాస్ట్ ఇయర్ నాలుగు సినిమాలతో పలకరించింది. రవితేజ ఈగల్, సందీప్ కిషన్ ఊరు పేరు భైరవకోన, రామ్ డబుల్ ఇస్మార్ట్, గోపీచంద్ విశ్వమ్‌లో గ్లామరస్ రోల్‌లో కనిపించింది కానీ ఊరు పేరు భైరవ కోన మినహా మిగిలివన్నీ డిజాస్టర్లు. ఈ హ్యాట్రిక్ ఫ్లాప్స్ ఆమె కెరీర్‌పై గట్టి దెబ్బేశాయి. పేలవమైన స్క్రిప్ట్స్ కావ్యను ఫేడవుటుకు దగ్గర చేశాయి. విశ్వం తర్వాత కాస్త గ్యాప్ తీసుకునేందుకు వెకేషన్స్‌కు వెళ్లిన కావ్య థాపర్ మళ్లీ కెరియర్ పై ఫోకస్ చేస్తోంది. ఓ సినిమాకు కమి-టైనట్లు- టాక్. ధమాకా దర్శకుడు త్రినాథ రావు నక్కిన అప్ కమింగ్ ప్రాజెక్టులో ఓకే అయినట్లు- టీఎఫ్ఐలో బజ్ నడుస్తోంది. హవీష్ హీరోగా తెరకెక్కుతోన్న ఈసినిమా ఇప్పటికే సెట్స్ పైకి వెళ్లినట్లు- సమాచారం.



# డ్రాగన్ సెట్స్‌లోకి వచ్చేది అప్పుడే..

## ఎన్టీఆర్ -నీల్ మూవీ బిగ్ అప్‌డేట్

టాలీవుడ్ అగ్ర కథానాయకుడు యంగ్ టైగర్ ఎన్టీఆర్, కేజీఎఫ్, సలార్ చిత్రాల దర్శకుడు ప్రశాంత్ నీల్ కాంబోలో ఒక సినిమా రాబోతున్న విషయం తెలిసిందే. చ%చీ=చీవవశ్రీ% అంటూ రానున్న ఈ ప్రాజెక్ట్‌ను మైత్రి మూవీ మేకర్స్ బ్యానర్, ఎన్టీఆర్ ఆర్ట్స్ సంస్థలు సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. ఎన్టీఆర్ 31గా ఈ ప్రాజెక్ట్ రాబోతుంది. ప్రస్తుతం ఈ ప్రాజెక్ట్ శరవేగంగా షూటింగ్ జరుపుకుంటున్న విషయం తెలిసిందే. ఇప్పటికే హైదరాబాద్‌లోని పలు లొకేషన్స్‌లో ప్రశాంత్ నీల్ కీలక సన్నివేశాలను చిత్రీకరించారు. అయితే తాజాగా ఈ మూవీ షూటింగ్‌కి సంబంధించి సాలిడ్ అప్‌డేట్‌ను ప్రకటించారు మేకర్స్.ఎన్టీఆర్ ఎప్పుడెప్పుడు ఈ మూవీ సెట్స్‌లో అడుగుపెట్టబోతున్నాడు అని అభిమానులు ఎదురుచూస్తుండగా.. వారికి గుడ్ న్యూస్ చెబుతూ.. ఈ నెల 22 నుంచి తారక్ ఈ మూవీ షూటింగ్‌లో పాల్గొంటారని మేకర్స్ అధికారికంగా ప్రకటించారు. ఇక ఈ క్రేజీ అప్‌డేట్‌తో ఎన్‌టీఆర్ అభిమానులు ఫుల్ ఖుషీ అవుతున్నారు. పీరియాడిక్ యాక్షన్ డ్రామాగా రూపొందనున్న ఈ సినిమాకు రవి బస్రూర్ సంగీతం అందించనున్నారు.

Printed,Published by,Owened by GADDAM NAGARAJU & Printed at ,arun publication ,HNO 51/1 indhiramma colony,phase 1,nizampet, Hyderabad RNI. NO TELTEL/2022/83463 & Published at .HNO 3-123shivanagar colony,Ellanda, Wardhannapet, warangal 506313.. telangana
EDITOR : GADDAM NAGARAJU . CELL :9494923460 . Website : WWW.tharangalu.com Email : nagarajugaddam009@gmail.com